వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 12
శనివారం, సెప్టెంబరు 23, 2023

# మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి కన్నుమూత



**పరిగి:** పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తండ్రి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి (76) శుక్రవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. పరిగిలోని స్వగృహంలో ఉన్న ఆయన శుక్రవారం రాత్రి ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ రాత్రి 10:30 గంటల సమయంలో మృతి చెందారు. దీనితో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు శోకసంద్రంలో మునిగిపోయారు.

**ఐదు సార్లు ఎమ్మెల్యేగా..:** పరిగి ఉప సర్పంచ్‌గా 1972లో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన హరీశ్వర్‌రెడ్డి.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఉమ్మడి ఏపీలో అసెంబ్లీ - మిగతా 2వ పేజీలో



# ఎంపిక ఓ కొలిక్కి.. 70 సీట్లలో ?



## కాంగ్రెస్ పార్టీలో కొలిక్కి వస్తున్న అభ్యర్థుల ఎంపిక

ఢిల్లీలో రెండో రోజు ఐదు గంటల పాటు కసరత్తు చేసిన స్క్రీనింగ్ కమిటీ

40 చోట్ల ఏకాభిప్రాయంతో ఒక్కో పేరు.. మరో 30 స్థానాలకు రెండేసి పేర్లు

పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ పరిశీలనకు పంపనున్న స్క్రీనింగ్ కమిటీ

మిగతా 50 స్థానాల ఖరారుపై మరోమారు భేటీకి నిర్ణయం

పలు నియోజకవర్గాల విషయంలో కమిటీ సభ్యుల మధ్య వాగ్వాదం

**కాంగ్రెస్ పార్టీలో అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ఓ కొలిక్కి వస్తోంది. అభ్యర్థుల ఎంపికపై కొన్నిరోజులుగా కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ.. భిన్నాభిప్రాయాలు, విభిన్న వాదనల మధ్య 70 నియోజకవర్గాలకు సంబంధించి వడపోతను పూర్తి చేసినట్టు తెలిసింది. ఇందులో నలభైకి పైగా సీట్లకు ఒక్కో అభ్యర్థి పేరును, మరో 30 సీట్లకు ఇద్దరి పేర్ల చొప్పున ఫైనల్ చేసినట్టు సమాచారం. ఇద్దరేసి పేర్లను ఎంపిక చేసిన నియోజకవర్గాలకు సంబంధించిన సర్వేల ఆధారంగా అభ్యర్థిని ఖరారు చేసే అధికారాన్ని పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి అప్పగించినట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. మిగతా స్థానాల్లోనూ సర్వేల ప్రకారం పరిశీలన జరిపి షార్ట్ లిస్ట్ చేయడం కొలిక్కి వచ్చిందని అంటున్నాయి. - న్యూఢిల్లీ**

### నిర్ణయాధికారం కేంద్ర కమిటీకే..

అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీ ధరన్ అధ్యక్షతన ఢిల్లీలో వరుసగా రెండోరోజూ నేతల భేటీ జరిగింది. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మధు యాష్కీగౌడ్, ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు తోపాటు ఇతర సభ్యులు ఇందులో పాల్గొన్నారు. గురువారం భేటీలో 35 వరకు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసిన కమిటీ... శుక్రవారం ఐదు గంటల పాటు చర్చించి మరో 5 స్థానాల్లో అభ్యర్థులను ఫైనల్ చేయడంతోపాటు, ఇంకో 30 సీట్లకు వడపోత పూర్తి చేసింది. రాజకీయ, కుల సమీకరణాలు, ప్రజాక్షేత్రంలో బలాబలాలు, సర్వే నివేదికల ఆధారంగా ఈ 30 స్థానాల్లో ఇద్దరేసి నేతలను ఎంపిక చేసినట్టు తెలిసింది. ఈ లిస్టులో ఎల్‌బీనగర్, చేవెళ్ల, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్, శేరిలింగంపల్లి, బోథ్, - మిగతా 2వ పేజీలో

### అభ్యర్థుల ఎంపికపై నేతల మధ్య విభేదాలు

ఢిల్లీ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశాలు వాడీవేడిగా సాగినట్టు తెలిసింది. 40 స్థానాలు మినహా.. మిగతా సీట్లకు అభ్యర్థుల ఎంపికపై నేతల మధ్య తీవ్రస్థాయిలో భేదాభిప్రాయాలు వ్యక్తమైనట్టు సమాచారం. కొన్ని స్థానాలపై చర్చ సమయంలో తీవ్ర స్థాయిలో వాదనలు చేసుకున్నట్టు తెలిసింది. 'అసలు కాంగ్రెస్, వలస నేతలు' అన్న ప్రాతిపదికన ఈ వాగ్వాదం జరిగిందని.. ఎన్నారైలు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల పేర్లను సీఈసీకి పంపే విషయంలో నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు సమాచారం. మెజార్టీ సభ్యులు ఒక్క పేరే సూచించిన పలు నియోజకవర్గాల్లోనూ అభ్యర్థి ఎంపిక ఫైనల్ కాలేదని.. అలాంటి స్థానాలను ప్రస్తుతానికి పక్కనపెట్టాలని కొందరు నేతలు పట్టు బట్టినట్టు తెలిసింది. ఈ విషయంపై టీపీసీసీ ముఖ్య నేత ఒకరు మాట్లాడుతూ.. "ఈ సమావేశంలో ఏం జరిగిందని తెలుసు కున్న తర్వాత చాలా స్థానాపై ఏకాభిప్రాయం కుదిరే పరిస్థితే కనిపించడం లేదు. హైకమాండ్ కచ్చితంగా జోక్యం చేసుకోవాల్సిందే. చివరికి ఎవరి పేర్లు వాళ్లు పంపేలా ఉన్నారు. వచ్చే వారంలో జరిగే సమావేశంలో ఏం జరుగుతుందో చూద్దాం.." అని వ్యాఖ్యానించడం గమనార్హం.



# భవిష్యత్తు హామీ!

## అసంతృప్త నేతలను బుజ్జగిస్తున్న బీఆర్ఎస్ అధిష్టానం

కొలిక్కి వస్తున్న టికెట్ల పంచాయితీలు

పల్లా రాజేశ్వర్‌రెడ్డికి జనగామ టికెట్ ఖరారు

ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి రైతుబంధు సమితి చైర్మన్ పదవి?

ప్రగతిభవన్ వేదికగా కడియం, రాజయ్యల మ్యధ్య కుదిరిన సయోధ్య

**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా వెలువడిన తర్వాత కొన్ని నియోజకవర్గాల్లో రాజుకున్న వేడి క్రమంగా చల్లబడుతోంది. పార్టీ నేతల మధ్య సయోధ్యకు జరుగుతున్న ప్రయత్నాలు ఒకటొకటిగా కొలిక్కి వస్తున్నాయి. జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని బుజ్జగించిన అధినేత కేసీఆర్.. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆ నియోజకవర్గం టికెట్ ఖరారు చేశారు. మరోవైపు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య నడుమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సమక్షంలో రాజీ కుదిరింది. నర్సాపూర్ అభ్యర్థి ప్రకటనలో నెలకొన్న ప్రతిష్టంభనను కూడా రెండు మూడురోజుల్లో తొలగించేందుకు కేసీఆర్ సిద్ధమవుతున్నారు. కల్వకుర్తి, పటాన్‌చెరు తదితర నియోజకవర్గాల్లో పార్టీ నేతల మధ్య అంతర్గత విభేదాలను పరిష్కరించడంపై కూడా కేటీఆర్ దృష్టి సారించారు. జనగామ, నర్సాపూర్‌తో పాటు నాంపల్లి, గోషామహల్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లను మరో వారం రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశముంది.

### ఆర్టీసీ చైర్మన్ పదవి కావాలన్న ముత్తిరెడ్డి?

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, వెంకట్‌రాంరెడ్డి శుక్రవారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నివాసానికి వెళ్లారు. అంతా కలిసి ప్రగతిభవన్‌కు వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ముత్తిరెడ్డికి టికెట్ నిరాకరణకు కారణాలను వివరించిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సహకరించి ఆయన గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం ఏదో ఒక ప్రాధాన్యత కలిగిన పదవి ఇవ్వడంతో పాటు, భవిష్యత్తులో - మిగతా 2వ పేజీలో



# బీఆర్ఎస్‌లోకి గాయకుడు ఏపూరి సోమన్న

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌తో భేటీ

ఒకట్రెండు రోజుల్లో సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక

సాయిచంద్ లేనిలోటును పూడ్చేందుకేనన్న బీఆర్ఎస్ వర్గాలు

హైదరాబాద్: ఉద్యమ గాయకుడు, వైఎస్సార్‌టీపీ నాయకుడు ఏపూరి సోమన్న బీఆర్ఎస్‌లో చేరనున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రగతిభవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావును కలిశారు. ఉద్యమంలో కలసి పనిచేసిన రీతిలోనే బీఆర్ఎస్ వెంట నిలిచేందుకు సోమన్న సుముఖత వ్యక్తం చేయగా.. కేటీఆర్ స్వాగతించారు. ఈ భేటీలో ఎమ్మెల్యే బాల్క సుమ న్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పార్టీ నాయకులు దాసోజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. ఒకట్రెండు రోజుల్లో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సమక్షంలో సోమన్న గులాబీ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉంది. కేటీఆర్ తనను పార్టీలోకి స్వాగతించారని, కుటుంబ సభ్యుడిలా చూసుకుంటామని హామీ ఇచ్చారని ఏపూరి సోమన్న 'సాక్షి'కి వెల్లడించారు. పార్టీలో తగిన ప్రాధాన్యత, గుర్తింపు ఇస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, తెలంగాణ ఉద్యమంలో భాగమైన తరహాలోనే అభివృద్ధిలోనూ భాగస్వామ్యం అయ్యేందుకు బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

### సాయిచంద్ లేని లోటు పూడ్చేందుకే?

బీఆర్ఎస్ సాంస్కృతిక విభాగానికి వెన్నెముకగా పనిచేసిన కవి, గాయకుడు సాయిచంద్ ఈ ఏడాది జూన్‌లో గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ సభలు, సమావేశాల సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలను సాయిచంద్ ముందుండి నడిపించేవారు. ఆయన లేని లోటును పూడ్చేందుకు.. జనాలను ఆకట్టుకునే శక్తి ఉన్నందుకే సోమన్నను చేర్చుకునేందుకు బీఆర్ఎస్ మొగ్గు చూపినట్టు ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచార సభల్లో సాంస్కృతిక ప్రదర్శనలకు సోమన్న నేతృత్వం వహించే అవకాశం ఉందని అంటున్నాయి.

### బీఆర్ఎస్‌లోకి బీజేపీ హైదరాబాద్ నేతలు

బీజేపీ హైదరాబాద్ నగర అధ్యక్షుడిగా, కార్పొ రేటర్‌గా పనిచేసిన వెంకట్‌రెడ్డి, ఆయన భార్య కార్పొరేటర్ పద్మ శుక్రవారం ప్రగతిభవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంబర్‌పేటలో కాలేరు వెంకటేశ్ గెలుపు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.





# భక్త 'కోటి' గణేశుడు!

## కోటి నగదుతో అలంకరణ

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం రాంనగర్‌లో కాపు సంఘం ఆధ్వర్యాన ప్రతిష్టించిన బొజ్జ గణపయ్యను శుక్రవారం రూ.కోటి కరెన్సీ నోట్లతో అలంకరించారు. రూ.2 వేలు, రూ.500, రూ.200, రూ.100, రూ.50, రూ.20 కరెన్సీ నోట్లతో మండపానికి తోరణాలు కట్టారు. వరంగల్ శివనగర్ వాసవీ కాలనీలో వినాయక ట్రస్టు భవనం అధ్యక్షుడు సాదుల దామోదర్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మట్టి విఘ్నేశ్వరుడికి శుక్రవారం రాత్రి రూ.1,00,00,116 (కోటి నూట పదహారు రూపాయలు) కట్టలతో అభిషేకం నిర్వహించారు. 135మంది అందజేసిన నగదుతో పూజలు చేశారు.*

*- పాల్వంచ, ఖిలా వరంగల్*

# బీఆర్ఎస్‌కు మైనంపల్లి రాజీనామా

## కుమారుడు రోహిత్‌కు మెదక్ టికెట్ దక్కకపోవడంతో కినుక



**హైదరాబాద్:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఒక వీడియో ప్రకటనను ఆయన విడుదల చేశారు. మల్కాజిగిరి ప్రజలు, శ్రేయోభిలాషుల కోరిక మేరకు బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకే ముందుకు నడుస్తానని, దేనికీ లొంగే ప్రసక్తి లేదని వ్యాఖ్యానించారు. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మైనంపల్లి తన కుమారుడు రోహిత్‌కు మెదక్ నుంచి పార్టీ టికెట్ ఆశించారు. ఈ క్రమంలో గత నెల 21న బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించడానికి కొన్ని గంటల ముందు మంత్రి హరీశ్‌రావుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయినా సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన మైనంపల్లికే మరోమారు టికెట్ - మిగతా 2వ పేజీలో

# నేడు కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే వీరేశం

## ఢిల్లీ వెళ్లిన నకిరేకల్ బీఆర్ఎస్ అసంతృప్త నేత



**హైదరాబాద్:** నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అసంతృప్త నేత వేముల వీరేశం నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. శనివారం ఏదో ఒక సమయంలో ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో సయోధ్య కుదిరిన నేపథ్యంలో వీరేశం కాంగ్రెస్‌లో చేరికకు లైన్‌క్లియర్ అయ్యింది. పార్టీలో చేరేందుకు రావాల్సిందిగా వీరేశంకు కోమటిరెడ్డి నుంచే ఫోన్ వెళ్లినట్టు తెలిసింది. దీంతో ఆయన శుక్రవారం రాత్రి తన నియోజకవర్గంలోని ప్రధాన అనుచరులతో కలిసి ఢిల్లీ చేరుకున్నారు. ప్రస్తుతం బీజేపీలో ఉన్న మాజీ ఎంపీల్లో కొందరు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని, వారిలో కొందరు కాంగ్రెస్ నేతలతో టచ్‌లోకి వెళ్లారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు మళ్లీ పార్టీల మార్పులు ఊపందుకుంటున్న తరుణంలో ఈ మాజీ ఎంపీలు కాంగ్రెస్‌లో చేరే వ్యవహారం చర్చనీయాంశమైంది.



# గోడ కూలి ముగ్గురు మృతి

## హనుమకొండ జిల్లా శాయంపేటలో ఘటన

**శాయంపేట:** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ ఇంటి గోడ కూలి ముగ్గురు మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా శాయంపేటలోశుక్రవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథ నం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ముష్కే భాగ్య లక్ష్మికి చెందిన ఇల్లు శిథిలావస్థకు చేరుకొని పైకప్పు కూలిపోయింది. దీంతో దాని పక్కనే ఆమె చిన్న రేకుల షెడ్డు వేసుకొని కిరా ణా దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది. ఆ ఇంటి పక్కనే జోగమ్మ (60) ఇల్లు ఉంది. శుక్ర వారం మధ్యాహ్నం జోగమ్మ తన కుమార్తె - మిగతా 2వ పేజీలో

## ఆ గొంతులన్నీ మూగబోయాయి

## కవులు, కళాకారులు బీఎస్పీలోకి రావాలి

### ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**వట్‌పల్లి (అందోల్):** రాష్ట్ర సాధన ఉద్య మంలో పాటల రూపంలో ఉత్తేజపరిచిన గొంతులన్నీ మూగబో యాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని 'బీఎస్పీ శక్తి ప్రదర్శన' నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముప్పారం ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కవులు, కళాకారులందరూ రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల గొంతుకల కోసం బీఎస్పీలోకి రావాలని పిలుపు నిచ్చారు. విప్లవా త్మకమైన పాటలను రాసిన వారిని, పాడిన వారిని గుర్తు చేసుకుంటూ పాట లు పాడుతూ అక్కడున్న వారిని ఆయన ఉత్తేజ పరిచారు. సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ కోసమే రూ.2 వేల కోట్లతో కొండపోచమ్మ రిజర్వాయ ర్‌ను రెండేళ్లలో పూర్తిచేశారని, సంగమేశ్వర, బస్వేశ్వర ఎత్తిపోథల పథకానికి రూ.4 వేల కోట్లు మంజూరు చేయకపోతే క్రాంతి కిరణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు నటరాజన్ పాల్గొన్నారు.

**జర్నలిస్టుపై దాడిచేస్తే స్పందించని ఎమ్మెల్యే**

అందోల్‌లో అధికార పార్టీ నాయకుల అహం కారానికి అల్లాదుర్గం సాక్షి దినపత్రిక జర్నలి స్టుపై దాడిచేయడమే నిదర్శనమన్నారు. జర్న లిస్టు ఎమ్మె ల్యేగా ఉన్నా క్రాంతికిరణ్ జర్నలి స్టుపై జరిగిన దాడిని ఖండించకపోవడం సిగ్గు చేటన్నారు. ఆయ న్ను వచ్చే ఎన్నికల్లో ఓడిం చాలని పిలుపునిచ్చారు.

## ఎంపిక ఓ కొలిక్కి..70 సీట్లలో?

(మొదటి పేజీ తరువాయి)

ఖానాపూర్, కరీంనగర్, డోర్నకల్, మహబూబాబాద్, పరకాల, జనగాం, వర్ధన్నపేట, వనపర్తి, నారాయణపేట, నకిరేకల్, తుంగతుర్తి, నర్సాపూర్, దుబ్బాక, నారాయణఖేడ్, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, మునుగోడు, సికింద్రాబాద్, హుస్నాబాద్ తదితర నియోజకవర్గాలు ఉన్నట్టు తెలిసింది. వీటికి ఎంపిక చేసిన ఇద్దరు అభ్యర్థుల్లో ఒకరిని ఫైనల్ చేసే అధికారాన్ని కేంద్ర ఎన్నికల కమిటీకి అప్పగించాలని భేటీలో నిర్ణయించినట్టు సమాచారం. సునీల్ కనుగోలు బృందం చేసిన సర్వేలతోపాటు ఏఐసీసీ తరఫున చేయించిన ఇతర సర్వేల ఆధారంగా అభ్యర్థిని ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. మిగతా 50 స్థానాల్లో అభ్యర్థుల ఖరారు కోసం కమిటీ మరోమారు భేటీ కానుందని అంటున్నాయి.

**రేవంత్‌ను కలసిన రేఖానాయక్, వేముల వీరేశం**

అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నేపథ్యంలో ఢిల్లీలోనే తిష్టవేసిన ఆశావహులు ఏఐసీసీ, పీసీసీ నేతల ఇళ్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ శుక్రవారం ఉదయం రేవంత్‌తో భేటీ అయ్యారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా రేవంత్‌ను కలిశారు. మరోవైపు వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం ఢిల్లీకి వచ్చారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఢిల్లీలోనే ఉండటంతో షర్మిల పర్యటనపై ఆసక్తి నెలకొంది.

## బీఆర్ఎస్‌కు మైనంపల్లి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించిన కేసీఆర్.. రోహిత్‌కు మాత్రం టికెట్ ఇవ్వలేదు. దీంతో మైనంపల్లి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారనే ప్రచారం జరిగినా బీఆర్ఎస్ వేచి చూసే ధోరణి అవలంభించింది. ఈ నెల 26న ఢిల్లీలో సోనియా, రాహుల్ సమక్షంలో మైనంపల్లి కాంగ్రెస్‌లో చేరిక ఖాయం అయ్యింది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

**రాజశేఖర్‌రెడ్డికి టికెట్‌పై త్వరలో ప్రకటన**

నెల రోజుల క్రితం మైనంపల్లి ధిక్కార స్వరం వినిపించిన మరుక్షణం నుంచే కేసీఆర్ ప్రత్యామ్నాయంపై దృష్టి పెట్టారు. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. దీంతో ఇప్పటికే రాజశేఖర్‌రెడ్డి పార్టీ కేడర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. మైనంపల్లి రాజీనామా నేపథ్యంలో రాజశేఖర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని త్వరలోనే ప్రకటించే అవకాశముంది.

**ఎంపీగా పోటీ చేసిన మర్రి**

మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2019లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేతిలో 11 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఈసారి కూడా మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచే ఆయన పోటీ చేస్తారని భావించినా, తాజా పరిణామాల నేపథ్యంలో మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే టికెట్‌ను ఇచ్చి, సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయించే యోచన లో కేసీఆర్ ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

## గోడ కూలి ముగ్గురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా శిథిలావస్థకు చేరిన గోడ కూలి ఆమెపై మట్టిపెళ్లలు పడ్డాయి. అదే సమయంలో గోడ పక్క నుంచి నడుచుకుంటూ వెళు తున్న మోర సాంబయ్య (65), లోకలబోయిన సారలక్ష్మి (55)లపై గోడ పూర్తిగా పడింది. స్థాని కులు మట్టిపెళ్లలు తొలగించి చూడగా అప్పటికే సాంబయ్య, సారలక్ష్మి విగతజీవులపై కనిపించా రు. జోగమ్మ నడుం, కాళ్లు విరిగిపోయాయి.

**అంబులెన్స్ ఆలస్యంతో పోయిన ప్రాణం**

జోగమ్మను ఆసుపత్రికి తరలించడానికి స్థానికులు వెంటనే 108 నంబర్‌కు ఫోన్ చేసి అంబులెన్స్ పంపాలని కోరగా గంటా 15 నిమిషాల తర్వాత అంబులెన్స్ ఘటనాస్థలికి చేరుకుంది. ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందింది. ఈ ఘటనలో మృతిచెందిన మోరె సాంబయ్య స్థానికంగా పనిలేక సిరిసిల్లలో చేనేత పనిచేస్తూ జీవిస్తున్నాడు. వినాయక చవితి పండగ కోసం శాయంపేటకు వచ్చిన సాంబయ్య... బీడీలు కొనుక్కోవడం కోసం రోడ్డుపైకి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై ఎస్సై దేవేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ స్పీకర్‌గా, రాష్ట్ర ఆర్థిక సంస్థ అధ్యక్షుడిగా, టీటీడీ సభ్యుడిగా పనిచేశారు. సీఎం కేసీఆర్‌కు సన్నిహితుడిగా బీఆర్ఎస్ పార్టీలో కీలక పాత్ర పోషించారు. హరీశ్వర్‌రెడ్డి పెద్ద కుమారుడు మహేశ్‌రెడ్డి ప్రస్తుతం పరిగి ఎమ్మెల్యేగా ఉన్నారు.

**సీఎం కేసీఆర్ సంతాపం:** పరిగి నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ప్రజాభిమానం పొందిన సీనియర్ నేత కొప్పుల హరీశ్వర్‌రెడ్డి మృతి చాలా బాధాకరమంటూ సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. హరీశ్వర్‌రెడ్డితో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

# దంచికొట్టిన వాన!

**నేడు 9 జిల్లాలకు ఎల్లో అలెర్ట్.. 20 రోజుల తర్వాత వర్షం**

**పరకాలలో 12.5 సెం.మీ.**

**హైదరాబాద్‌లో గురువారం అర్ధరాత్రి కుండపోత**

**హనుమకొండ జిల్లాలో గోడ కూలి ముగ్గురి మృతి**

**హైదరాబాద్:** దాదాపు ఇరవై రోజులు.. ఈ నెల మొదట్లో కుంభ వృష్టిగా కుమ్మేసిన వాన.. ఆ తర్వాత ముఖం చాటేసింది. ఈ మధ్యలో వేసవిని తలపించేలా ఎండలు మండిపోయాయి. విపరీతమైన ఉక్కపోతతో ప్రజలు అల్లాడారు. దాని నుంచి ఉపశమనం కలిగిస్తూ గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఒకట్రెండు జిల్లాలు మినహా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిశాయి. హనుమకొండ జిల్లా పరకాలలో 12.5 సెం.మీ వర్షపాతం నమోదైంది. మంచిర్యాల జిల్లా వేమనపల్లిలో 10.6 సెం.మీ., భీమినిలో 9.4 సెం.మీ, నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో 8 సెం.మీ., ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో 7.8 సెం.మీ., ఇంద్రవెల్లిలో 7.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. చాలాచోట్ల వాగులు, వంకలు పొంగిపోర్లాయి. రాజధాని హైదరాబాద్‌లో గురువారం అర్ధరాత్రి గంటకు పైగా భారీ వర్షం బీభత్సం సృష్టించింది. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయయ్యాయి. షేక్‌పేటలో 7 సెం.మీ. వర్షపాతం నమోదైంది. దాదాపు 20 ప్రాంతాల్లో 5 సెం.మీ.కు పైగానే వర్షం కురిసింది. అసెంబ్లీ లోపల క్యాంటీన్ ముందున్న పెద్ద చెట్టు కూలి ఓ ద్విచక్ర వాహనం ధ్వంసమైంది.

**ఇంటి గోడ కూలి..**

వానలకు దెబ్బ తిన్న ఓ ఇల్లు ఇటుక గోడ కూలి ముగ్గురు బాటసారులు దుర్మరణం చెందారు. హనుమకొండ జిల్లాలో శాయంపేట మండల కేంద్రంలో ఈ విషాదం చోటు చేసుకుంది. ముశికే భాగ్యలక్ష్మికి చెందిన ఇల్లు రోడ్డును ఆనుకొని ఉంది. అయితే వర్షాలతో ఆ ఇంటి గోడలు మెత్తబడ్డాయి. ఇంటి పక్కనుంచే స్థానికులు రాకపోకలు సాగించేవారు. ఈ నేపథ్యంలోనే ఆ ఇంటి గోడ పక్కనే రోడ్డుపై ఆటో ఆగడంతో కోగిలవాయి గ్రామానికి చెందిన భోగి జోగమ్మ (62) తన మనవడు వినయ్‌తో ఎక్కి కూర్చొంది. ఇదే సమయంలో అటు నుంచి శాయంపేట వాసి మోరే సాంబయ్య (60), తాహరాపూర్‌కు చెందిన లోకలబోయిన సారలక్ష్మి (55) వెళ్తున్నారు. ఈ క్రమంలోనే భాగ్యలక్ష్మి ఇంటి గోడ ఒక్క ఉదుటున కూలింది. దీంతో తీవ్రగాయాల పాలై సాంబయ్య, సారలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోల ఉన్న జోగమ్మ, ఆమె మనవడిని స్థానికులు బయటకు లాగారు. జోగమ్మను కాళ్లకు గాయాలవ్వగా ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించింది. ఆమె మనవడు ప్రాణాలతో బయటపడ్డాడు. మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. మృతులంతా ముదిరాజు సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలే.. వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఘటనా స్థలానికి చేరుకొని మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపి ఓదార్చారు. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.



**నేడు 9 జిల్లాలకు యెల్లో అలెర్ట్**

రాష్ట్రవ్యాప్తంగా శనివారం 9 జిల్లాల్లో వర్షాలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ జిల్లాలకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది. కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాలు యెల్లో అలెర్ట్ జాబితాలో ఉన్నాయి. ఇక మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం కొన్నిచోట్ల వానలు పడే అవకాశముందని తెలిపింది. శుక్రవారం జార?ండ్ పరిసరాల్లో ఉన్న అల్పపీడన ప్రదేశం ఛత్తీసగఢ్ విదర్భ మీదుగా తెలంగాణ వరకు వ్యాపించి ఉన్నట్లు వివరించింది.

# మహిళా బిల్లు క్రెడిట్ మహిళలదే



**ఏ పార్టీకో.. ఏ వ్యక్తికో క్రెడిట్ పోదు**

**చిత్తశుద్ధి ఉంటే ఇప్పటినుంచే రిజర్వేషన్లు**

**అమలు చేయొచ్చు: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగడానికి మొదటి అడుగుగా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చట్టసభల్లో ఓబీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే మరింత ప్రోత్సాహకరంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. దేశంలో కుల వ్యవస్థ ఉన్న నేపథ్యంలో బిల్లులో ఓబీసీల గురించి ప్రస్తావన లేకపోవడం సరికాదన్నారు. రష్యా అధికారిక వార్తా సంస్థ స్పుత్నిక్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. ఏ రాజకీయ పార్టీకో, ఏ వ్యక్తికో కాకుండా.. మహిళా బిల్లు క్రెడిట్ దేశ మహిళలకు వెళ్లాలన్నది తన భావన అని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిడితోనే మహిళా బిల్లును ఆమోదించాలన్న నిర్ణయం జరిగిందని చెప్పారు. మహిళా బిల్లుకు అనుకూలంగా డిమాండ్లు వస్తుండడం, హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) కూడా తీర్మానం చేయడం వంటి వాటి వల్ల బిల్లును ప్రవేశపెట్టాలన్న ఒత్తిడి కేంద్రంపై పెరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్లు అమలు కావడంలేదన్న చిన్న అసంతృప్తి ఉందని, ఈ బిల్లును తక్షణమే అమలు చేస్తే బాగుండేదన్నారు. రాజ్యాంగం ప్రకారం 2026 తర్వాతనే డీలిమిటేషన్ జరగాల్సి ఉన్నప్పటికీ.. దానికి మహిళా రిజర్వేషన్లకు సంబంధం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తలుచుకుంటే, రాజకీయంగా చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయవచ్చని, అందుకు 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకోవచ్చని తెలిపారు. మహిళలు రాజకీయంగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు కాబట్టి బీజేపీ ప్రభుత్వం ఈ బిల్లును ఎందుకు తీసుకొచ్చిందో వారు అర్థం చేసుకోగలరన్నారు. ఈ బిల్లు వల్ల బీజేపీకి ఎలాంటి రాజకీయ ప్రయోజనం లభించదని తాను అభిప్రాయపడుతున్నానని చెప్పారు. ఓబీసీ, ముస్లిం మహిళలకు రిజర్వేషన్ కల్పించనందుకు నిరసనగా ఎంఐఎం పార్టీ ఎంపీలు బిల్లుపై వ్యతిరేకంగా ఓటు వేశారన్న అంశంపై కవిత స్పందిస్తూ.. వారు లేవనెత్తింది సరైన అంశమే అయినప్పటికీ మతపరంగా రిజర్వేషన్లు కల్పించడాన్ని రాజ్యాంగం అనుమతించబోదన్నారు. గతంలో కొన్ని రాష్ట్రాలు ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తే కోర్టులు వాటిని కొట్టివేశాయని గుర్తు చేశారు. దేశంలో చదువుకున్న మహిళలు రాజకీయంగా అవగాహనతో ఉన్నారు కాబట్టి అదే వాళ్లు రాజకీయాల్లోకి రావడానికి మార్గం చూపిస్తుందని కవిత పేర్కొన్నారు.

## క్రమబద్ధీకరణ కేంద్రం పరిధిలో అంగన్‌వాడీలు వాస్తవాలు గ్రహించాలి

**వారిని కొందరు తప్పుదారి పట్టిస్తున్నారు**

**మహిళా, శిశు సంక్షేమ మంత్రి సత్యవతి**

**సమ్మె విరమించాలని పిలుపు**

**అవసరమైతే చర్యలు తప్పవని వెల్లడి**



**హైదరాబాద్, సెప్టెంబరు 22:** రాజకీయ లబ్ధి కోసం కొందరు ఉద్దేశపూర్వకంగా అంగన్‌వాడీలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. క్రమబద్ధీకరణ కేంద్రం పరిధిలోని అంశమని స్పష్టం చేశారు. అంగన్‌వాడీలు వాస్తవాలను గ్రహించి సమ్మె విరమించాలని కోరారు. సమ్మెకు దిగిన వారిపై అవసరమైతే చర్యలు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. క్రమబద్ధీకరణ విషయమై కేంద్రానికి లేఖ రాస్తామని, కేంద్ర మంత్రులను స్వయం గా కలిసి కోరుతామని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని డిమాండ్లను పరిష్కరించి ఉత్తర్వులు కూడా విడుదల చేసిందని గుర్తు చేశారు. అయినా సమ్మె చేయడం సమంజసం కాదన్నారు. వేతనపెంపుపై కేంద్రాన్ని డిమాండ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూడా మద్దతు పలుకుతుందని తెలిపారు.

# భవిష్యత్తు హామీ!

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీగానూ అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. అయితే తనకు ఆర్టీసీ చైర్మన్ పదవి కావాలని ముత్తిరెడ్డి కోరగా ప్రస్తుతం ఎమ్మెల్సీ పల్లా నిర్వహిస్తున్న రైతుబంధు సమితి అధ్యక్ష పదవిని కేసీఆర్ ఆఫర్ చేసినట్లు సమాచారం. కాగా ముత్తిరెడ్డి బెట్టు వీడిన నేపథ్యంలో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా పల్లా పేరును కేసీఆర్ ఖరారు చేశారు.

**నర్సాపూర్, కల్వకుర్తిపై త్వరలో స్పష్టత**

నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకటనలో నెలకొన్న ప్రతిష్టంభనపై బీఆర్ఎస్ అధినేత దృష్టి సారించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డితో పాటు మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి కూడా టికెట్ కోసం పట్టుబడుతుండటంతో అభ్యర్థి ప్రకటనను పెండింగులో పెట్టారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ పోటీ చేస్తానని మదన్‌రెడ్డి స్పష్టం చేస్తూ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమ లేదా మంగళవారం అందుబాటులో ఉండాల్సిందిగా ఇద్దరు నేతలకు ప్రగతిభవన్ నుంచి సమాచారం వెళ్లినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే కల్వకుర్తి టికెట్‌ను ఆశించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి కూడా శుక్రవారం ప్రగతిభవన్ నుంచి పిలుపు వెళ్లినట్లు తెలిసింది. కేసీఆర్ ఆదేశాల మేరకు కసిరెడ్డి ప్రగతిభవన్‌కు చేరుకున్నప్పటికీ సీఎం ఇతర సమావేశాలతో బిజీగా ఉండటంతో భేటీ వాయిదా పడింది. కసిరెడ్డికి ఒకటి రెండురోజుల్లోనే మరోమారు పిలుపు వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. తనను కల్వకుర్తి అభ్యర్థిగా ప్రకటించి, సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు తాను ఖాళీ చేసే ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కసిరెడ్డి కోరుతున్నారు.

**వరంగల్ ఎంపీగా పోటీ చేస్తానన్న రాజయ్య!**

స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ విషయంలో నెలకొన్న పంచాయితీ కూడా ప్రగతిభవన్ వేదికగా కొలిక్కి వచ్చింది. ఎమ్మెల్సీ పల్లా శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను వెంటబెట్టుకుని కేటీఆర్ వద్దకు వెళ్లారు. సంప్రదింపులు, చర్చల అనంతరం కడియం శ్రీహరి అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు పలుకుతున్నట్లు రాజయ్య ప్రకటించారు. కడియం ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పదవిని రాజయ్యకు ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. అయితే గతంలో శ్రీహరికి వరంగల్ ఎంపీగా అవకాశం ఇచ్చినందున తనకు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని రాజయ్య కోరినట్లు సమాచారం. వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి తనకు లోక్‌సభకు పోటీ చేసే అవకాశమివ్వాలని రాజయ్య పట్టుబట్టినట్లు సమాచారం. అయితే కేటీఆర్ ఏదో ఒక చట్టసభలో కచ్చితంగా పదవి ఇస్తామని భరోసా ఇవ్వడంతో రాజయ్య అంగీకరించినట్లు తెలిసింది. కేటీఆర్‌తో భేటీ అనంతరం కడియం శ్రీహరి గెలుపు కోసం పనిచేస్తానంటూ రాజయ్య ప్రకటించారు. కాగా పార్టీ నిర్ణయం మేరకు తనకు మద్దతు ప్రకటించిన రాజయ్యకు కడియం ధన్యవాదాలు తెలిపారు.

## బీఆర్ఎస్ అవినీతి పాలనపై ఓయూలో ప్రజాకోర్టు

### టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని

**హైదరాబాద్:** తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలపై ఉస్మానియా విశ్వవిద్యా లయం వేదికగా విద్యార్థి, నిరుద్యోగ ప్రజా కోర్టును నిర్వహిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ వెల్లడించారు. నిరుద్యోగులను మోసం చేయడమే ధ్యేయంగా పాలన సాగిస్తోన్న సీఎం కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టడం కోసమే వేలాది మంది విద్యార్థి, నిరుద్యోగులతో ప్రజాకోర్టు నిర్వహించను న్నట్లు శు క్రవారం ఒక ప్రకటనలో దయాకర్ తెలిపారు. ప్రజాస్వామిక తెలంగాణ పునర్ని ర్మాణం కోసం నిరుద్యోగులు, మేధావులు, సమష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## స్కీముల పేరుతో స్కామ్‌లు చేసి కోట్లు స్వాహా..

### వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల

**హైదరాబాద్:** స్కీ ముల పేరుతో బీఆర్ ఎస్ నేతలు స్కామ్ లు చేసి లక్ష కోట్లు కాజేశా రని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురా లు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎన్నికలు వచ్చేసరికి కొత్త కొత్త స్కీమ్‌లంటూ పిట్ట కథ లు చెపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షా లను సంక్రాంతి గంగిరెద్దులతో పోల్చే చిన్న దొర.. కుంభకర్ణుడికి అసలైన వారసుడని శు క్రవారం ట్విట్టర్ వేదికగా అధికార పార్టీపై మండిపడ్డారు. 8 ఏళ్లలో ముష్టి 30 వేల ఇండ్లు కట్టిన మీరే దేశానికి ఆదర్శం అయితే.. 5 ఏళ్లలో 42 లక్షల పక్కా ఇండ్లు కట్టించిన వైఎస్సార్ పాలనను ఏమ నాలన్నారు.

## 24న 'సామాన్యుడి సమరభేరి': ఆప్

**లిబర్టీ (హైదరాబాద్):** కేంద్ర, రాష్ట్ర వైఫల్యా లు, ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవా ల్ పాలనా నమూనాలో భాగమైన మెరుగైన పాఠశాలలు, ఆరోగ్యసంరక్షణ వ్యవస్థలు, ఉచి త విద్యుత్, రోడ్లు, మహిళలకు సాధికారత, రైతులకు సబ్సిడీలు వంటి సంక్షేమ పథకాల ను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 24న హైదరాబాద్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరి గే సామాన్యుడి సమరభేరి సదస్సును ఢిల్లీ ఎమ్మెల్యే, ఆప్ దక్షిణ భారత ఇన్‌చార్జ్ సోమనా థ్ భారతి ప్రారంభిస్తారన్నారు. లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శు క్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) పారదర్శకంగా ఉండే సామాన్యుల పార్టీ అన్నారు. సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎం.డి.మజీద్, డాక్టర్ పుట్ట పాండురంగయ్య, సోలోమన్‌రాజ్, ఆప్ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజులు, వినయ్‌రెడ్డి, సోహెల్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో జర్నలిస్టులది కీలకపాత్ర
- పటాన్చెరు నియోజకవర్గం జర్నలిస్టులు అదృష్టవంతులు
- జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి అభినందనీయం
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ




పటాన్చెరు: ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ, తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎల్లప్పుడు పెద్దపీట వేస్తున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామని తెలిపారు.

గురువారం సాయంత్రం పటాన్చెరువు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో..పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో పనిచేస్తున్న 100 మంది జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి తోఎమ్మెల్యే జిఎంఆర్ ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. వీరితోపాటు కాజిపల్లి గ్రామానికి చెందిన 30 మంది రోడ్డు నిర్వాస బాధితులకు పట్టాలను అందచేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సోషల్ మీడియా మూలంగా మీడియా వార్త కథనాల విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవికతను ప్రతిబింబించేలా కథనాలు ఉండాలని కోరారు. ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో లోటుపాట్లు ఉంటే వార్తల ద్వారా తెలియచేయాల్సిన గురుతర బాధ్యత మీడియాపై ఉందన్నారు.

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా 100 కోట్ల రూపాయలతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 68 ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు.

మొదటి విడతగా ప్రభుత్వ గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, రెండో విడతలో అర్హులై ఉండి అక్రిడేషన్ కార్డు లేని జర్నలిస్టులకు సైతం ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు అందజేస్తామని హామీ ఇచ్చారు.

పటాన్చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి అభినందనీయమని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ప్రశంసించారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా 60 లక్షల రూపాయలతో జర్నలిస్టుల కోసం ఆరోగ్య బీమా చేయించడం చారిత్రాత్మకమని అన్నారు. దీంతోపాటు సొంతింటి కలను సాకారం చేసేలా ఒకేసారి వందమంది జర్నలిస్టులకు అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఇంటి స్థలాలు కేటాయించడం వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ జర్నలిస్టు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.

అనంతరం మండలాల వారిగా పూర్తి పారదర్శకతతో డ్రా పద్ధతి ద్వారా ప్లాట్లను కేటాయించారు. అనంతరం ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. పట్టాలను మహిళలపై అందించడం జరిగిందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు తుమ్మల పాండురంగారెడ్డి, లలిత సోమిరెడ్డి, రోజా బాల్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కార్పొరేటర్లు పుష్ప నగేష్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, ఆయా మండలాల తహసిల్దార్లు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలాల, డివిజన్ల అధ్యక్షులు అఫ్జల్, రాజేష్, షేక్ హుస్సేన్, దేవేందర్ యాదవ్, పాండు, అయ్యా గ్రామాల ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు తెలుకుంటూ వాటిని పరిష్కరిస్తూ పాదయాత్ర

కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 22(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజికవర్గంలోని కే.పి.హెచ్.బి డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం 40వ రోజుకు చేరుకుంది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పాదయాత్ర చేస్తూ కె.పి.హెచ్.బీ కాలనీలో పాదయాత్ర చేపట్టారు. స్థానిక ప్రజలు, మహిళలు మంగళ హారతులతో, పూలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సైతం ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఇప్పటికే నియోజకవ ర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. పాదయాత్రలో స్థానికులు చిన్న చిన్న సమస్యలు తన దృష్టికి తీసుకుని రాగా వాటి పరిష్కారం కోసం కావాల్సిన చర్యలు తీసుకోనున్నా మన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూంలు, గృహలక్ష్మి పథకాలను అందజేస్తున్నామని, రానున్న ఎన్నికలలో ప్రజలు తమను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల ప్రతేక పూజలు

**– మూసాపేట్ మాజీ కార్పొరేటర్ బాబురావు**



కూకట్పల్లి : సెప్టెంబర్ 22(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలాజీ నగర్ డివిజన్ రాఘవేంద్ర సొసైటీలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు గారు వినాయకుడికి ప్రతేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో సిహెచ్ ప్రభాకర్ గౌడ్, శంకర్ నాయక్, కైలా నాయక్,హరినాథ్, భాస్కరరావు, ధర్మారావు, భీమారావు, సత్తి, శ్రీశైలం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట్ : సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) మూసాపేట్ డివిజన్ పరిధిలోని వడ్డెర బస్తీ లో యువకిరణ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, విష్ణు, రాజు,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకి రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం




సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో, శుక్రవారం రోజు విద్యానగర్ లోని వివేకానంద డిగ్రీ కాలేజ్ లో బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ వారు రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన పై కార్యక్రమము ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, టి.టి.ఐ, బేగంపేట, జి.శంకర్ రాజు, నల్లకుంట ట్రాఫిక్ సిఐ జి.నాగరాజు లు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు నడపటానికి ఇవ్వడం చట్టం దృష్టిలో నిషేధం అన్నారు.

18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనాలు నడపాలన్నారు. వాహనాలకు పిట్నెస్ సర్టిఫికెట్,ఇన్సూరెన్స్,పొల్యూషన్ సర్టిఫికెట్ అవసరం అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని వారిని కోరారు మరియు వారి కలిగిన సందేహాలను కూడా వివరించారు.

భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కాలేజీ విద్యార్థులకు, సిబ్బంది కి రాంగ్ రూట్ వెళ్లడం, సెల్ ఫోన్ డ్రైవింగ్,స్టాప్ లైన్, ట్రిబల్ రైడింగ్,పాదాచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద వెళ్ళునపుడు వాహనాదారులు వాహనాలు ఆపాలి. ఇవే కాకుండా ట్రాఫిక్ పోలీసు లు ఏ విధంగా రోడ్ల పై ట్రాఫిక్ నియంత్రన లు చేస్తారు వాటిని గురించి కూడా తెలియజేయడం జరిగింది. యువత వాహనాలు అతి వేగం తో ట్రాఫిక్ నియమాలు తెలియక నడిపి ఇతరులకు ఆక్సిడెంట్ చేసి ఇరువురికి ఆరోగ్య, ప్రాణ, ఆస్థి నష్టలు సంభవిస్తున్నాయి అన్నారు .వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. రహదారులపై క్రమశిక్షణ గా వ్యవహారించాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ డాక్టర్ సుకన్య, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ జెసి.బాబు, కాలేజ్ సిబ్బంది, 250 మంది విద్యార్థులు, పాల్గొన్నారు

## పోస్ట్ మాన్, జిడిఎస్‌ల ద్వారా 160 సేవలు

# ప్రజలు ఇంటి వద్దే అందుకోవచ్చు

### జనరల్ పోస్ట్మాస్టర్ విద్యాసాగర్ రెడ్డి

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): పోస్టల్ డిపార్ట్మెంట్ వారు రీజినల్ లెవెల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం రోజు ఓ.యూ క్యాంపస్ లోని జమై ఉస్మానియా పోస్ట్ ఆఫీస్ లో జరిపారు. పోస్టల్ డిపార్ట్మెంట్ వారు తమ ఉద్యోగులు బాధ్యతలో ప్రతిభ చూపి, తమ విధులను సక్రమంగా నిర్వహించి పోస్టల్ డిపార్ట్మెంట్ సేవలు అందించడంలో ముందంజలో ఉన్న రాష్ట్ర వ్యాప్త పోస్టల్ ఉద్యోగులకు ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఓయూ విసి రవీందర్ యాదవ్ విశిష్ట అతిథిగా తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కే. ప్రకాష్, డైరెక్టర్ ఆఫ్ అకౌంట్స్ సాయి పల్లవి, జనరల్ పోస్ట్ మాస్టర్ హెచ్.ఆర్ విద్యాసాగర్, కే.ఏ.దేవరాజ్, డిటిఎస్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.. ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోస్టల్ శాఖ విస్తృతమైన సేవలు అందిస్తుందని, ప్రతీ పోస్ట్ ఆఫీసు దాదాపుగా 250 సేవలు అన్దిస్తుందని, అందులోనూ పోస్టుమన్ లేదా జిడిఎస్ ద్వారా కస్టమర్లు ఇంటి వద్దనే 160 సేవలను పోస్ట్ ఆఫీస్ కి రాకుండానే ఉపయోగించు కోవచ్చని ఈ సర్వీస్ లన్నిటిని కూడా విస్తారంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాల పోస్ట్మాన్ జిడిఎస్ లకి విజ్ఞప్తి చేశారు, పోస్టల్ శాఖ యొక్క సేవలకి రాష్ట్రంలోని హైదరాబాద్ నగరం, జిల్లాలు, గ్రామాల నుండి మంచి స్పందన వస్తుందని తెలియజేశారు






## భక్తులకు అన్నదానం చేసిన స్వయం ప్రకాష్

### ఇరవై ఏళ్లుగా గణనాథుడి మండపం వద్ద అన్నదానం

ఎల్బీనగర్, వాయిస్ టుడే: గత 20 ఏళ్లుగా కర్మన్ ఘాట్ లో గణనాథుని నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని సుభ శ్యామల చిట్ ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ గాజుల స్వయం ప్రకాష్ అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లోని శుభ శ్యామల చిట్ ఫండ్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల స్వయం ప్రకాష్ మాట్లాడుతూ ప్రతియేడు గణనాథుడి మండపంలో బొజ్జ గణపయ్యను నెలకొల్పి ప్రత్యేక పూజలు చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది కూడా గణనాథుడి మండపంలో విశేష పూజల అనంతరం భక్తులకు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల సూర్యప్రకాష్, గాజుల ఆశీష్ ప్రకాష్, గాజుల విజయ, గాజుల ఐశ్వర్య, గాజుల శరణ్య, గాజుల వేదాన్ష్ ప్రకాష్, అధిక సంఖ్యలో భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో అదనపు పైపులైన్ల పనులకు శంకుస్థాపన

**నియోజకవర్గంలో అదనంగా 19 కిలోమీటర్ల మేర పైపులైన్లు**

**వాటర్ వర్క్స్ ఎండీ దానకిషోర్‌ను విన్నవించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎల్బీనగర్ నియోజకవర్గంలో అదనపు మంచినీటి పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అదనపు మంచినీటి పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరుతూ వాటర్ వర్క్స్ ఎండి దానకిషోర్ ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికే 62 కిలోమీటర్ల మేర నూతన పైప్ లైన్లను మంజూరు చేయడం జరిగిందని, మరో 19 కిలోమీటర్ల మేర అదనంగా పైపులైన్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. యుజిడి పైపులైన్ల కోసం రూ.16 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. 19 కిలోమీటర్ల మేర నూతన పైపులైన్లను వేసేందుకు టెండర్లను పిలవడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో రాణించాలి

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్, వాయిస్ టుడే: యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడి సమయం వృథా చేయకుండా అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చు కొని స్వయం ఉపాధితో రాణించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గణేష్, గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్.రెడ్డి నగర్ సమీపంలోని దుర్గ భవాని మిలటరీ హొటల్ ను ఏర్పాటు చేసుకోగా, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి విచ్చేసి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. సొంతంగా హొటల్ ఏర్పాటు చేసుకోవడంపై గణేష్, గోపాల్ కృష్ణలను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అభినందించారు. గజ్జల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు మంచి రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించి మంచి పేరు ప్రఖ్యాతలు గావించాలని, హొటల్ ను మరింత అభివృద్ధి చేసుకొని మరిన్ని శాఖలను ప్రారంభించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముద్ద పవన్, కుందూరు దేవేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, రవి ముదిరాజ్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నక్రాంతి కాలనీలో కుంకుమార్చన



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వేదమంత్రోచ్చారణల నడుమ వినాయక మండపంలో కుంకుమార్చన పూజ శుక్రవారం నిర్వహించారు. చిన్నక్రాంతి కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుంకుమార్చన కార్యక్రమానికి కాలనీ మహిళలతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు. ప్రధానార్చకుల వేద మంత్రాలతో మండపం మార్మోగింది. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడాతూ జివన్కే కన్స్ట్రక్షన్ అద్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చిన్నక్రాంతి కాలనీ వాసులు పాల్గొని అన్నదాన కార్యమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 23 సెప్టెంబరు, 2023

# ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్



సికింద్రాబాద్/ఈసీఐఎల్ సెప్టెంబర్ 22, (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్రంలో గత 5 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ 5,177 కోట్లను వెంటనే విడుదల చేయాలనీ ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ అంబేద్కర్ చౌరస్తా లో దీక్షను ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవట్లేదని, అనేక దఫాలుగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అనేక పోరాటాలు చేస్తున్న ప్రభుత్వ మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటనీ, ఫీజు దీక్షలో దాదాపు 10 కళాశాల నుండి 800 మంది విద్యార్థులపైగా పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దీక్షకు సంఘీభావంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పరాల నరేష్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రఅశోక్,జె.చంద్రశేఖర మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ చేస్తున్న ఫీజు దీక్షకు పూర్తి సంఘీభావం తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా దీక్ష ముగింపు సందర్భంగా దీక్షలు కూర్చున్న జిల్లా నాయకులకు నిమ్మరసం తాగించి ముగింపు చేశారు. దీక్ష ముగింపుకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు హాజరై దీక్షకు ఉద్దేశించి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఇప్పటివరకు ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిని విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు డిమాండ్లపై ఫీజుల దీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు.

1. పెండింగ్లో ఉన్న 5,177 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని
2. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలి.
3. స్కాలర్ షిప్స్ విడుదలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందించాలి.
4. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుండి ఫీజులు వసూళ్లు చేయాకుండా పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలి.

గతంలో కెసిఆర్ సర్కార్ పేద బడుగు బలహీన విద్యార్థులు అడిగింది ఇస్తామని చదువు అభివృద్ధి కొరకు అనేక బడ్జెట్ కేటాయిస్తామని పేద బడుగు బలహీన విద్యార్థులు అంటే మాకు ప్రాణం అని అనేక విషయాలు చెప్పి విశ్వాసం కల్పించి ఈరోజు విద్యార్థి విద్యార్థులను మోసం చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో పేద విద్యార్థులకు కష్టాలు రావద్దు అని 1200 మంది త్యాగంతో వచ్చిన తెలంగాణలో ఈరోజు విద్యార్థులు విద్యారంగాలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరి కాదని తెలియజేశారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు కళాశాలలకు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ కళాశాలలో పెట్టుకొని డబ్బులు కడితేనే ఇస్తామని కార్పొరేట్ ప్రైవేటు కళాశాల యజమాన్యం తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్న విద్యాధికారులు దున్నపోతు మీద వర్షం పడితే ఎలా అయితే వ్యవహరిస్తారో దానికన్నా ఘోరంగా విద్యారంగాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కళాశాలలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తో ముడిపడి ఉన్న విద్యార్థుల సర్టిఫికెట్లను వెంటనే విద్యార్థులకు ఇచ్చేట్టు విద్యాశాఖ జీవో విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తుందన్నారు. విద్యార్థుల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతతో ఉండడం సిగ్గుచేటు అన్నారు. బంగారు తెలంగాణ వస్తే బాగా చదువుకొని ఏదో ఒక ఉద్యోగం సాధించాలని కలలు కన్నారు కానీ ఈరోజు కేసీఆర్ పాలనలో విద్యార్థులు కల లాగనే మిగిలిపోయిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కెసిఆర్ స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఫీజు దీక్షలో పెట్టిన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రగతి భవన్ ని ముట్టడిస్తామని అని హెచ్చరించారు. విద్యార్థులు దగ్గర ఓట్ బ్యాంకు లేదని కెసిఆర్ ఈ విధంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా మోసం చేయడం సిగ్గుచేటు అన్నారు కేసీఆర్ ఈ విధంగానే వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని కేసీఆర్ ని ఓడించాలని కంకణం కడతామని కూడా ఈ సందర్భంగా ఆయన టిఆర్ఎస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్, జిల్లా అధ్యక్షుడు కార్తీక్,జిల్లా ఉపాధ్యక్షులు వంశీ,అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు భగత్,కార్తిక్, జిల్లా నాయకులు శివ,శ్యామ్, అనిల్, శివ, భాస్కర్, రామ్ చరణ్, విద్యార్థిని విద్యార్థులు.



## శ్రీ బర్లు మైసమ్మ తల్లి గణేష్ మండపంలో మేయర్ బి.మహేందర్ గౌడ్

రాజేంద్రనగర్ సెప్టెంబర్ 22 ( వాయిస్ టుడే ) బండ్లగూడ .20 వ డివిజన్ కార్పొరేటర్ బి.సాగర్ గౌడ్, 6 త్ వార్డ్ ఇంఛార్జి బీ. సుమన్ గౌడ్, ఏ. దేవనందం గౌడ్, బి. రాజు గౌడ్, బి. రమేష్ గౌడ్, బి. వినోద్ గౌడ్ మరియు కమ్యూనిటీ సభ్యులు.

## వెంకటగిరి యూత్ అసోసియేషన్‌లో వెస్ట్ జోన్ ఐపిఎస్ ఆఫీసర్ జోయల్ డేవిస్



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ) యూసుఫ్ గూడా డివిజన్ వెంకటగిరి లో ఉన్న వెంకటగిరి యూత్ అసోసియేషన్ గణేష ఉత్సవ సమితి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వెస్ట్ జోన్ ఐపిఎస్ ఆఫీసర్ జోయల్ డేవిస్ ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పులిరాం, వైస్ ప్రెసిడెంట్, బరిగెల జ్ఞానేశ్వర్, వైస్ ప్రెసిడెంట్, లక్ష్మారెడ్డి, జనరల్ సెక్రెటరీ బడుగు సతీష్, కమిటీ సభ్యులు, నాగార్జున, రవికుమార్, శ్రీనివాస్, సందీప్, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీ జోయల్ డేవిస్ గారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## బీజేపీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

బిఆర్ఎస్ పార్టీ నేతల హెచ్చరిక



బోడుప్పల్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి పై బిజెపి కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి. చేసినా అనుచిత వ్యాఖ్యలు పై ఆగ్రహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్పొరేటర్లు గురువారం బోడుప్పల్ ఆర్ఎన్ఎస్ కాలనీలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు నాయకులు మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డికి కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని బేషరతుగా అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ క్షమాపణలు చెప్పాలని. లేనిపక్షంలో కరీంనగర్ నుంచి ఎలా వచ్చావో అలా పంపించడానికి స్థానికులు సిద్ధంగా ఉన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి తన డివిజన్లో నిబంధనలను ఉల్లంఘించి 20 ఇల్లు కడుతూ ఎన్నడు లేని వాక్స్ బోర్డ్ సమస్యను సృష్టించి స్థానికులను భయపెట్టి తక్కువ ధరకు ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు.

## అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన గణనాథునికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నాడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఉప్పల్ సీఐ గోవిందరెడ్డి, ట్రాఫిక్ సీఐ అశోక్, ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్, సబ్ రిజిస్టర్ సురేందర్, ఎస్సైలు చిరంజీవి, చంద్రశేఖర్, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వరావు, బీఆర్ఎస్ నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డిలు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుకుట్ల నరోత్తం రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు వేముల తిరుపతిరెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు పల్లా మహేందర్ రెడ్డి, కార్యనిర్వహణ అధ్యక్షులు దూపాటి సురేష్ ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, పారేల్లి సాగర్, ఏవీ శ్రీధర్ రావు, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి, సంయుక్త కార్యదర్శిలు గ్యారంపల్లి శివాజీ, మునుకుంట్ల అశోక్, దాసరాజు, గుత్తి శేఖర్ ముఖ్య సలహాదారులు కొలనుపాక చంద్రమౌళి, కంచు శ్రీనివాస్, పంచభట్ల రాంప్రసాద్ శర్మ, మండవ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన గణనాథునికి 4వ రోజు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ శెట్టి, చర్ల సుధాకర్ రెడ్డి, బూర్గుల రమేష్ గౌడ్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మండవ శ్రీశైలం, చంద్రమౌళి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుకుట్ల నరోత్తం రెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.



## గణనాథునికి పూజలు నిర్వహించిన శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి బీ సెప్టెంబర్ 22(వాయిస్ టుడే)దశేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డు నంబర్ 14 సి బ్లాక్ రోడ్డులోని స్థానికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పాపిరెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ని మరియు ఇతర నాయకులను 14సి స్థానికులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ బాలనర్సయ్య, గంగుల రాజిరెడ్డి ,వంటేరు భాగిరెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, వెంకన్న, కురిపిసతీష్ గుప్త, సుజిత్, బాలు యాదవ్, రమేష్ యాదవ్, దామోదర్ రెడ్డి, సుధాకర్, సైబాబ, వెంకట్ రెడ్డి, రాజు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం చరిత్రాత్మక నిర్ణయం

## మాజీ మేయర్ బండ కార్తీక్ రెడ్డి



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): దశాబ్దాలుగా ఎన్నో వ్యయప్రయాసలుపడ్డా పాస్ కానీ మహిళా బిల్లు ప్రధాని మోడీ నేతృత్వంలో అత్యధిక మెజారిటీతో ఉభయ సభలలో పాస్ అవ్వడం హర్షనీయం అని మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి అన్నారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. నూతన పార్లమెంట్ సాక్షిగా ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని,దేశంలో రెండున్నర దశాబ్దాలకు పైగా పెండింగ్లో ఉన్న మహిళా బిల్లు ఆమోదానికి కృషిచేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ లో 33% రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించిన దేశంలోని తొలి పార్టీ బిజెపి యే అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఒక్కసారి కూడా లోక్ సభ లో చర్చకు రాలేదని గుర్తు చేశారు. 27 సంవత్సరాల నుంచి మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీముందుకు రాలేదు. మహిళల సాధికారతకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మరోసారి రుజువయిందని మాజీ మేయర్ బండ కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక చౌరస్తా లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన సారంగపాణి, జిల్లా కార్యదర్శి వీరన్న,హరి, అధికార ప్రతినిధి శారద, ప్రభు గుప్తా,డివిజన్ ప్రెసిడెంట్ రాము వర్మ,తార్నాక డివిజన్ మహిళా మోర్చా ప్రెసిడెంట్ సత్యవతి, మహిళా మోర్చా నాయకురాలు అనూష, అనిత తదితర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ఫ్లైఓవర్ నిర్మాణ విస్తరణ పనులు

## ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

ఫతేనగర్ :సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, ప్రజలు అత్యంత వేగవంతంగా, సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు వీలుగా జనజీవనం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో, ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ రహదారులతో పాటు అవసరమైన చోట ఫ్లై ఓవర్లను నిర్మిస్తూ ముందుకు సాగుతున్నామని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని రద్దీగా ఉండే అత్యంత కీలకమైన ఫతేనగర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి తగు ప్రతిపాదనలను, దక్షిణ మధ్య రైల్వే అధికారుల నుంచి లభించిన అనుమతుల అనంతరం జీహెచ్ఎంసీ అధికారులు స్థానికులతో కలిసి భూసేకరణ నిమిత్తం సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా రూ.66 కోట్లతో చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ విస్తరణ పనులలో భాగంగా రహదారి విస్తరణ పనుల కొరకు స్థానికులతో జీహెచ్ఎంసీ సిసిపి రాజేందర్ నాయక్ స్థానిక కార్పొరేటర్ సతీష్ గౌడ్ నేతృత్వంలో సమావేశమై వారి సమస్యలను మరియు సందేహాలకు క్షుణ్ణంగా వివరణ ఇచ్చి భూ సేకరణలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఫ్లై ఓవర్‌పై అధికారులు రూపొందించే ప్రతిపాదనలతో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పురపాలక మంత్రి కేటీఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమై సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ ఇరుకైన ఫతేనగర్ ఫ్లైఓవర్ దారుల్లో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయని, ఫలితంగా వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.

అనుమతులు రావడంతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణ విస్తరణ పనులను త్వరలో అధికారులు ప్రారంభించనున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పనులు ప్రారంభిస్తే ఆటంకాలు ఎదురయ్యే అవకాశముందన్నారు.





## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి

### వర్గీకరణ బిల్లు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తెలుగు రాష్ట్రంలో బిజెపిని బొంద పెడతాం: ఎంఎస్ఎఫ్

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ వాటా తేల్చాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్, పలు విద్యార్థి సంఘాల అధ్వర్యంలో ఓయూ ఏఎంఎస్ కళాశాల నుండి విద్యార్థినులతో భారీ ర్యాలీ చేపట్టి ఎన్సిసి గేట్ సమీపంలోని శివం చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ అన్న బిజెపి, 9 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ పట్ల నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో డిమాండ్ లేని అనేక బిల్లులను ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తున్న బిజెపి వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం ఎందుకు చేస్తుందో చెప్పాలన్నారు. మాదిగలను మాయమాటలతో మోసం చేస్తే సహించేది లేదన్నారు. వర్గీకరణ చేయకపోతే బిజెపికి రాజకీయంగా తగిన బుద్ధి చెప్తామని, రానున్న ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లో పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు.

# గృహలక్ష్మి మంజూరు పత్రాలు, సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి



**వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):** శుక్రవారం వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలోని ఎస్.ఎస్.గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన గృహలక్ష్మి మంజూరు పత్రాలు , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి లు వివిధ గ్రామాలకు చెందిన 432 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే గృహలక్ష్మి పథకం మహిళల పేరు మీద ప్రవేశ పెట్టి నియోజకవర్గానికి 3000 కేటాయించడం జరిగిందని, ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేస్తే విడతల వారీగా డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల ఆధారంగా ప్రత్యేక బృందాలు సర్వే చేసి జాబితాను పారదర్శకంగా రూపొందించడం జరిగిందనన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. గృహలక్ష్మి పథకంలో నియోజకవర్గానికి 3 వేల చొప్పున ఒక్కొక్కరికి రూ.3 లక్షల సాయం అందించనున్నామని తెలిపారు. మొదటి విడతలో లబ్ది పొందని వారు నిరాశపడొద్దని, గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని వారు అన్నారు. రాష్ట్రంలో సొంతిల్లు లేని పేదవారి కల నెరవేర్చడమే లక్ష్యంగా చేసుకొని గృహలక్ష్మి పథకాన్ని సీఎం కేసీఆర్ గారు ప్రవేశపెట్టారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం వర్తింప చేస్తామని తెలిపారు. మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులకు బెడ్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తిచేస్తే మొదటి విడత నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నేడు సిఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా ప్రజలకు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని తెలిపారు. సిఎం కేసీఆర్ తెలంగాణ ప్రాంతాన్ని ఎంతలా అభివృద్ధి చేశారో ప్రజలు గ్రహించాలని, యువతకు తెలియచెప్పాలని అన్నారు.

**సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...**

ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్, గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ.30,94,500/- రూపాయల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లాధర్మా రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ వైద్య సేవల్లో పెను మార్పులు వచ్చాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యం చేరువ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, లక్షలు ఖర్చయ్యే ఆపరేషన్లు సైతం ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల కోసం కోట్లాది వ్యయంతో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అనంతరం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుచున్న స్వచ్ఛతాహి సేవా ప్రతిజ్ఞను ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలచే జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎమ్మెల్యే చాల్లా ధర్మారెడ్డి చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, రైతుబంధు కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి...!

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్

**వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):** త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించెందుకు పోలీస్ అధికారులు సన్నద్ధం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై కమిషనరేట్ పోలీస్ అధికారులతో కేయుసి సెనెట్ ప్రాంగాణములో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ ఎన్నికలు తేదీలు ప్రకటించిన అనంతరం ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత చేయాల్సిన విధులు, ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల సమాచార సేకరణ, మద్యం, డబ్బుల పంపిణీ పై దృష్టి పెట్టాలి ఎన్నికల వేళ ఓటర్ల ను ప్రలోభాలకు గురి చేసేందుకు డబ్బులు, మద్యం, బహుమతులను పంపిణీ సమయంలో దొరికితే ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎలాంటి సెక్షన్లు నమోదు చేయాలి, పోలీస్ స్టేషన్ల పరిధిలో చెక్ పోస్టులు ఏర్పాటు, డబ్బు, మద్యం పంపిణీ మార్గాలు, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలు, అలాగే గంజాయి, గూడంబా, పటిక నియంత్రన, రౌడీ షీటర్ల బైండోవర్లు లపై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించ్చారు. ఈ సమా వేశంలో డీసీపీలు దాసరి మురళి ధర్, రవీందర్, అబ్దుల్ బారి, సీతా రామ్, అదనపు డీసీపీలు రాగ్యా నాయక్, సంజీవ్, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# 67వ తెలంగాణ రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ రెజ్లింగ్ చాంపియన్షిప్ ఎంపిక పోటీలు



**హనుమకొండ (వాయిస్ టుడే):** జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ రెజ్లింగ్ చాంపియన్షిప్ అండర్ 17 బాల బాలికల క్రీడా ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి క్రీడలకు ప్రముఖ ప్రాధాన్యతని ఇస్తుందన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఆటలతోపాటు చదువుల్లో సైతం రాణించాలని ఆకాంక్షించారు. హన్మకొండ నగరం ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్‌గా హెల్త్ హబ్‌గా స్పిరిచువల్ హబ్ గా మారిందని స్పోర్ట్స్ హబ్ గా చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. JNS స్టేడియంలో మౌలిక వసతులను ఇప్పటికే పెంచామని తెలిపారు. క్రీడాకారులకు కావలసిన అన్ని సౌకర్యాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.అనంతరం రెజ్లింగ్ ఆటను ప్రారంభించి ఆటను వీక్షిస్తూ ఆటగాళ్లను ఉత్తేజపరిచారు..ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, dsdo అశోక్ కుమార్, సారంగపాణి మరియు తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ నిమజ్జనానికి పగడ్బంది ఏర్పాట్లు చేయండి

## కలెక్టర్ ప్రావీణ్య, సిపి ఏ.వి.రంగనాథ్ ఆదేశాలు.. వినాయక నిమజ్జన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సి.పి, బల్దియా కమీషనర్



**వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతి నిధి):** గణేష్ నిమజ్జనానికి పకడ్బంది ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రావీణ్య, కమీషనర్ ఆఫ్ పోలీస్ ఏ.వి.రంగనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం వరంగల్ పరిధి లోని నిమజ్జన ప్రాంతాలైన కోటచేరువు, చిన్న వడ్డేపల్లి చెరువు, ఉర్సు చెరువు ప్రాంతాల్లో కలెక్టర్, కమీషనర్ ఆఫ్ పోలీస్, బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషాలు క్షేత్ర స్థాయిలో పర్యటించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి మరింత సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, ఎలక్ట్రికల్, ఆర్&బి, ఫిషరీస్, మునిసిపల్ అధికారులు సమన్వయం తో పనిచేస్తూ నిమజ్జన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శానిటేషన్ తో పాటు తగినంత లైటింగ్, మంచినీటి సౌకర్యం, క్రేన్ ల ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని, చెరువులలో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచుకోవాలని, అదే విధంగా పోలీసులతో బందోబస్తు, విద్యుత్, నీటిపారుదల, అగ్నిమాపక శాఖల అధికారులు వారి పరిధి నుంచి తగు ఏర్పాట్లను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీస్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, విద్యుత్, మత్స్యశాఖ, బల్దియా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 30న భద్రాద్రిలో కేటీఆర్ పర్యటన: ఏర్పాట్లు పరిశీలించిన విప్ రేగా, తెల్లం



**భద్రాచలం, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే):** ఈనెల 30వ తేదీన భద్రాచలం నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పర్య టించనున్నారు. ఈ పర్యటన ఏర్పాట్లు ను శుక్రవారం ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, భద్రాచలం నియోజక వర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావు పరి శీలించారు. మంత్రి కేటీఆర్ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను సమర్ధవంతంగా నిర్వహించాలని రెగా అధికారు లను కోరారు. పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆయన కోరారు. ఏర్పాట్లకు సంబంధించి అధికా రులకు రేగా సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరికెళ్ళ తిరుపతి రావు, కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు తిప్పన సిద్దులు, స్థానిక నాయకులు నక్కా ప్రసాద్, రాంబాబు, రమాకాంత్, వాహబ్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మాజీ డివిజన్ ప్రెసిడెంట్ పోలేపల్లి రామ్మూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి

**వాయిస్ టుడే వర్ధన్నపేట:** గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ టేకులగూడెం గ్రామానికి చెందిన మాజీ డివిజన్ ప్రెసిడెంట్ పోలేపల్లి రామ్మూర్తి గారు అనారోగ్యంతో అస్వస్థ గురికావడంతో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా రైతు బందు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే):** సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలకి ఆదర్శమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుఅన్నారు. పట్టణ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటుచేసిన పలు మండపాలను శుక్రవారం సందర్శించి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కునంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ, పాటిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగు పర్చాలన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారత దేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేశాలకు దూరంగా ఉంటారని తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## దశంజనేయ స్వామివారికి రుద్రాక్ష వెండి మండపం బహుకరణ



**భద్రాచలం, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే):** భద్రాచలం లోని తాతగుడి సెంటర్ నందు కొలువై ఉన్న దాసంజనేయ స్వామి వారికి భక్తులు శుక్రవారం రుద్రాక్ష వెండి మండపం బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల శకరం సహకారంతో దశంజనేయ స్వామివారికి రుద్రాక్ష వెండి మండపం తయారు చేయించి అలంకరించినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. సుమారు 50 కేజీల వెండి తో ఈ మండపం తయారుచేపించినట్లు కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు సాయిబాబు, కార్యదర్శి కటుకూరి హరిబాబు, సభ్యులు గంటా కృష్ణ, ద్రాక్షారామం శ్రీను, జీ. లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

# కీటకజనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

## వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి శానిటేషన్, మలేరియా అధికారులు సిబ్బందితో సమావేశం



**గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):** కీటకజనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో శానిటేషన్, మలేరియా అధికారులు సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపద్యం లో దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా వ్యాధులను నియంత్రించ వచ్చునని ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం, మురికి కాలువలు శుభ్రం చేయడం నిరంతరంగా జరగాలని, శానిటరీ ఇన్స్పెక్టర్‌లు, హెల్త్ ఇన్స్పెక్టర్‌లు సమన్వయంతో పర్యవేక్షించాలని, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలుకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, సి.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్స్ సాంబయ్య, భాస్కర్, నరేందరతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్‌లు, హెల్త్ ఇన్స్పెక్టర్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాలలో నిబంధనలు పాటించండి!

## వరంగల్ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా.. నగరంలోని పలు ప్రాంతాలలో భవన నిర్మాణ అనుమతుల కోసం పరిశీలన



**గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):** భవన నిర్మాణాలలో టీఎస్ బిపాస్ నిబంధనలు పాటించాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం టి.ఎస్. బి-పాస్ ద్వారా భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేసిన నిర్మాణాల స్థలాలను, అక్యుపెన్సి ధృవపత్రాల జారీ కోసం నగర పరిధిలోని బాల సముద్రం, వికాస్ నగర్, ఎన్జీవోస్ కాలనీ, ఎక్సైజ్ కాలనీ, టీచర్స్ కాలనీ, ప్రశాంత్ నగర్, ప్రకాష్ రెడ్డి పేట, ఐడియా స్కూల్ ప్రాంతం, న్యూ శాయంపేట జాగీర్, రంగంపేట తదితర ప్రాంతాలలో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. టీఎస్ బిపాస్‌లో అనుమతి పొంది నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటిస్తూ నిర్మాణాలు చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, టి.పి.ఓ. బషీర్, తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ మహా నగర మేయర్

- వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్



**గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి):** బల్దియా పరిధి 28 వ డివిజన్ జైన్ మందిర్ వీధి లోగల వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన మండపం వద్ద వినాయకుడికి మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గత 30 సం.లుగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా అన్నదాన నిర్వహణలో భాగస్వామ్యం వహిస్తున్న గోకుల్ మెడికల్ హాల్, జీ.కే. బ్యాంగిల్, వాసవి క్లాత్ స్టోర్స్, రాజు ఘీ స్వీట్స్, నీలిమా బుక్ బ్యాంక్, సి.ఎం.ఆర్. డ్రెస్సెస్ యాజమాన్యాలను మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నదేవర పవన్ కుమార్, ఆరాధ్య, కంకణదారులు కాళేశ్వరం సుమన్ శర్మ, శ్రీను, పి.శ్రీధర్, శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు



**మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే):** వినాయక నవరాత్రిమహొత్సవాలను పురస్కరించుకొని జిల్లా లో శుక్రవారం వినాయక నిర్వాహక మండలలీల ఆధ్వర్యంలో మహిళా భక్తులకు శ్రీ లక్ష్మీ కుంకుమార్చన మహొత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండ పాలలో అన్నదాన కార్యక్రమాలు కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 108 నైవేద్యాలను విగ్నేశ్వరునికి సమర్పించి ప్రత్యేక పూజలు..!

గోదావరిఖని, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా ఈరోజు సింగరేణి ఏరియాలో గణనాధునికి 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సింగరేణి అధికారుల నివాసం బంగ్లోస్ ఏరియా నందు నెలకొన్న వినాయక మండపం వద్ద లేడీస్ క్లబ్ మరియు అధికారుల సతిమనులు 108 రకాల నైవేద్యాలను స్వామివారికి నైవేద్యాలు సమర్పించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి పూజా కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ మరియు సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరు అయ్యి స్వామి వారి ఆశీస్సులు కార్మికుల అందరి మిద ఉండాలని స్వామివారికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేకపూజాకార్యక్రమాన్ని నిర్వహించారు.




## దివ్యాంగులపై వివక్ష చూపిస్తే కటిన చర్యలు

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో22 (వాయిస్ టుడే): దివ్యాంగులపై వివక్ష చూపిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పై దివ్యాంగుల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దివ్యాంగులను గౌరవించే విధంగా ప్రభుత్వ కార్యాలయాలలో బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చూడాలని తెలిపారు. అర్హత గల వారందరికీ దివ్యాంగుల పింఛన్లు ఇప్పిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాలలో దివ్యాంగులకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు ఇప్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటు హక్కు పై దివ్యాంగుల కమిటీ సభ్యులు దివ్యాంగులకు అవగాహన కల్పించాలని కోరారు. మీసేవ, ఆన్లైన్లో దివ్యాంగులకు ఎదురయ్యే సమస్యలను త్వరిత గతిన పరిష్కారం చేయాలని సూచించారు. పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పరికరాలు అందేలా చూడాలని కమిటి ప్రతినిధులు సమావేశం దృష్టికి తెచ్చారు. సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ అధికారి బావయ్య, కమిటీ ప్రతినిధులు పోచవ్వ, సాయిలు, రాజమౌళి, నాగరాజు, బాలయ్య, మంజుల పాల్గొన్నారు.



## మహిళలు అనిమీయాపై అవగాహన పెంచుకోవాలి

### - గౌతమి ఫౌండేషన్ చైర్మన్ డా. గౌతమిరెడ్డి

రామడుగు, సెప్టెంబర్ 22( వాయిస్ టుడే): మహిళలు అనీమియా (రక్తహీనత)పై అవగాహన పెంచుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గౌతమి ఫౌండేషన్ చైర్మన్ డా. గౌతమి రెడ్డి తెలిపారు. రైజింగ్ సన్ యూత్ క్లబ్ సమన్వయంతో కొక్కెరకుంట గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో "ఉచిత రక్త నిర్ధారణ పరీక్ష (అనీమియా) శిబిరం తో పాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జి. గౌతమి రెడ్డి (గైనకాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్ %డ% ఫర్టిలిటీ స్పెషలిస్ట్) మాట్లాడుతూ మహిళలు రక్తహీనత పట్ల సరైన అవగాహన పెంచుకుని ఆరోగ్యంకాపాడుకోవాలని సూచించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ఆరంభ్" అనే కార్యక్రమం ద్వారా 'మొబైల్ అనీమియా వ్యాన్" ను ఏర్పాటు చేసి ఉచితంగా రక్తహీనత (అనీమియా) పరీక్షను నిర్వహించి వారికి అవసరమైన మందులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని అన్నారు. అనీమియా వ్యాను ప్రతిరోజు జిల్లాలోని ఏదైనా ఒక ప్రాంతంలో మహిళలకు ఉచితంగా రక్త పరీక్షను నిర్వహించి, తొమ్మిది గ్రాముల కన్నా తక్కువ రక్తం ఉన్నవారికి నెల రోజుల వరకు సరిపోయే ఐరన్ మాత్రలను గౌతమీ ఫౌండేషన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని కనీసం 10,000 మంది మహిళలకు మొబైల్ అనీమియా వ్యాను ద్వారా అనీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, దాని నివారణకై కృషి చేసేందుకు గౌతమి ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు. దీనిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని డాక్టర్ గౌతమి కోరారు.గౌతమి ఫౌండేషన్ చైర్మన్ గా మరియు గౌతమి హాస్పిటల్ నిర్వాకురాలిగా తాను కొనసాగుతూ ఇదివరకే కొక్కెరకుంట గ్రామాన్ని దత్తత తీసుకొని (ఆర్గానిక్) సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరిగిందని, ఫౌండేషన్ ద్వారా ఆడవారికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ మరియు అనీమియా పరీక్షలను గతంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అనీమియా పరీక్షల నిర్ధారణ కోసం ఈ మొబైల్ వ్యాన్ ద్వారా మహిళలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి అవసరమైన సలహాలు, సూచనలు తెలిపి, రక్తహీనత నిర్ధారణ జరిగిన మహిళలకు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనీమియా నిర్ధారణ పరీక్షల కోసం గ్రామంలోని 84 మంది మహిళలు రక్త నమూనాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్ రెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఏ. కిరణ్ కుమార్, రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు, జిల్లా ఉత్తమ యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, అంగన్వాడీ సిబ్బంది బత్తిని కనక లక్ష్మి, గజ్జెల అంజలి, క్లబ్ బాధ్యులు జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్, వెంకటేష్, అజయ్, సతీష్, ఫౌండేషన్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్ యల్. గంగాధర్, స్క్రీనింగ్ టెస్ట్ ఇంచార్జ్ నాగం రమేష్ పాల్గొన్నారు.

# గేలిచేది బిఆర్ఎస్ పార్టే.. కేసీఆర్‌నే తెలంగాణకు హ్యాట్రిక్ సీఎం: ఎమ్మెల్యే చందర్!

పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) గోదావరిఖని. రాష్ట్రంలో రామగుండంలో గెలిచేది టిఆర్ఎస్ పార్టీ కార్ గుర్తు... రాష్ట్రానికి కెసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని రామగుండం శాసనసభ్యులు కోరు కంటి చందర్ అన్నారు. గురువారం రాత్రి 11వ డివిజన్ లో బస్తీ నిద్రను ఎమ్మెల్యే చేపట్టారు. శుక్రవారం ఉదయం డివిజన్లో ప్రజా అంకిత యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి సమస్యలు అడిగి తెలుకున్నారు. సమస్యలు పరిష్కారం కోసం అధికారులను అదేశించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తమ డివిజన్ కు వచ్చిన ఎమ్మెల్యే ప్రజలంతా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మభ్యపెడుతుందన్నారు. భస్మసుర హస్తన్ని నెత్తిన పెట్టుకుంటే బూడిద మిగలడం గ్యారెంటీ అన్నారు. దొంగ డిక్లరేషన్ లతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ చూస్తుందని కల్లబొల్లి మాటలతో ప్రజలను అయోమయానికి గురి చేసి లబ్ధి పొందే ప్రయత్నాలు ఆ పార్టీ చేస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక దిక్సూచిగా నిలబెట్టారని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ తో ని అభివృద్ధి సాధ్యమవుతుందని పదేళ్ల సీఎం కేసీఆర్ పాలన లో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించడం జరిగిందని అన్నారు.



రామగుండం నియోజకవర్గం అభివృద్ధి అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. రెండున్నర సంవత్సర కాలంలో ప్రజా సౌకర్యాల కోసం కోట్లాది రూపాయలతో రామగుండంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా ఈ ప్రాంతంలో ప్రారంభింపజేశామన్నారు.

ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రామగుండం లోనే సబ్ రిజిస్టర్ కార్యాలయం, అంతేకాకుండా కోర్టు భవన సదుపాయం సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, కో ఆప్షన్ మెంబర్ చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్ పర్లపెల్లి రవి, నారాయణదాసు మారుతి, అచ్చ వేణు, దాసరి ఎల్లయ్య, జేవి రాజు, వడ్డెపల్లి కాంత్రి జడ్సన్ రాజ్,డాక్టర్ శ్రీహరి, తిరుపతి నాయక్, జిట్టవేణి ప్రశాంత్, దాసరి శ్రీనివాస్, కోడి రామకృష్ణ, కోరుకంటి సునీల్, దండు రవి, సట్టు శ్రీనివాస్, మోహిద్ సన్నీ, చిట్టివేని వేణు, కర్రావుల రామరాజు , గుంపుల లక్ష్మీ యాదవ్, రమ్య యాదవ్, సమ్మెట స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ మంత్రిని కలిసిన డిపిఆర్ఓ శ్రీనివాస్ రావు



కొత్తగూడెం, సెప్టెంబర్ 22 (వాయిస్ టు డే ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఆర్ఓ ఎస్ శ్రీనివాస్ రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా సమాచార శాఖ మంత్రిని బి ఆర్ కే భవన్ లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## వార్డ్ కౌన్సిలర్ సాయిని రమ (సాయిని రవి) సహకారంతో గణపతి మండపంలో మహా అన్నదాన కార్యక్రమం



జమ్మికుంట(వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ లోని 24 వ వార్డ్ లో యువసేన యూత్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన గణపతి మండపం లో మహా అన్నదాన కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ సాయిని రమ, TPCC తెలంగాణ ప్రచార కమిటీ సభ్యుడు సాయిని రవి, మున్సిపల్ చైర్మన్ తక్కెళ్లపెల్లి.రాజేశ్వర్ రావు మరియు వార్డ్ ప్రజలు, యువసేన యూత్ క్లబ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ, ఉచిత పంపిణీ

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 22( వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ ఐదవ సెమిస్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి కళాశాల ఆంగ్ల ఉపన్యాసకుడు ధనపురి సాగర్ తయారుచేసిన నోట్స్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ నోట్స్ సులభంగా అర్థం చేసుకొని పరీక్షల లో ఉత్తమ మార్కులు పొందుటకు ఉపయోగపడుతుందని సూచించారు. ఆంగ్ల అధ్యాపకుడు సాగర్ మాట్లాడుతూ శాతవాహన విశ్వ విద్యాలయ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ నోట్స్ ను ఉచితంగా పొందుట గాను 8885549467 నెంబర్ కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి నోట్స్ ను ఉచితంగా పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్లధ్యాపకుడిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్,ఏ సి ఓ బి సంపత్ కుమార్, ఏవో బి శ్రవణ్ కుమార్, బి రామేశ్వర్ రావు డాక్టర్ ఎండి అలీ ఖాన్, డాక్టర్ ఆర్ గోపికృష్ణ,సిహెచ్ మోహన్ ప్రసాద్, సౌజన్య మరియు అధ్యాపక బృందం అభినందించారు.





## చెత్త నుండి అద్భుతాలు పేస్ట్ టు వండర్ పోటీలు..!

గోదావరిఖని, సెప్టెంబర్ 22 వాయిస్ టుడే: రామగుండం కార్పొరేషన్ లో చెత్తతో అద్భుతాలు సృష్టించే పోటీలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న వారు ఈ నెల 27 వ తేదీ లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్ , కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ కోరారు. స్వచ్చతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పేస్ట్ టు వండర్ పోస్టర్ ను శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వారు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనడానికి అందరూ అర్హులేనని తెలిపారు. చెత్త వృధా కాదని దాని నుండి ఏదో ఒక వస్తువు తయారు చేసి తిరిగి ఉపయోగించుకోవచ్చని నిరూపించడమే ఈ పోటీల ముఖ్యోద్దేశ్యమని అన్నారు. ఈ పోటీలలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకున్న వారు చెత్త నుండి తాము తయారు చేసిన వస్తువులను ఈ నెల 29 న రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచాలని తెలిపారు. ప్రదర్శనలో ఉంచిన వస్తువులలో ఉత్తమ మైన వాటిని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పేర్ల నమోదు కొరకు ఫోన్ నెం . 94944 58748 , 9000 946 169 లలో సంప్రదించాలని తెలిపారు.



## సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై చేరికలు...!

గోదావరిఖని, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో గొప్ప పాలన అమలవుతుందని, అందుకుగాను పలు పార్టీల నుంచి భారీగా చేరికలు అవుతున్నాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇల్లందు గెస్ట్ హౌస్ లో బిఆర్ఎస్ యూత్ నాయకులు ఈదునూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిద్ధ లక్ష్మీనారాయణ, బరిగల శ్రావణ్, బరిగల సందీప్, బరిగల సన్నీ, మానాల సాకేత్, బరిగల నవీన్, బరిగల రాకేష్, మారుతితో పాటు పలువురు యువతకు ఎమ్మెల్యే చందర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెద్ద చిన్న తారతమ్యం లేకుండా, పల్లె పట్టణం తేడా లేకుండా బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలవుతున్నాయని.. ఇది ఒక సంతోషమైన పరిణామం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం క్రమశిక్షణతో కూడిన కార్యచరణతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు, కార్పొరేటర్ పెంట రాజేష్, నాయకులు నారాయణదాసు మారుతి, ఈదునూరి కిరణ్ పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కల నిజం చేసిన కేసీఆర్

## లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసిడింగ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో ఆర్ అర్ గార్డెన్స్ లో రాయికల్ మండలానికి చెందిన 698 మంది గృహ లక్ష్మి లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ లను ఎమ్మెల్సీ ఎల్ రమణ ,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జెడ్పీ చైర్మన్ దావా వసంత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చిన కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల గుండెల్లో నిలిచిందని రానున్నతరం జనం బి అర్ ఎస్ వెంటనే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్,మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాణి సాయికుమార్,మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, రాజీరెడ్డి,రాజలింగం,రైతు బందు మండల కన్వీనర్ మోహన్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బర్కం మల్లేష్, జిల్లా ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు నాగరాజు,మండల సర్పంచ్, ఎంపీటీసీ ఫోరం ల అధ్యక్షులు శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్‌ల ఫోరం వెంకటేష్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఎంపిడిఓ సంతోష్, సర్పంచులు , ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిదులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలువబోతోంది

**కష్ట కాలంలో పార్టీ జండా మోసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటా**

**ఇంటింటికి గ్యారంటీ కార్డు చేరే విధంగా కార్యాచరణ తీసుకున్నాం**

**ఉద్యోగ,ఉపాధ్యాయ,అంగన్వాడీ,హెల్త్ వర్కర్లు,ఆశా వర్కర్లకు సంభంధించిన సమస్యలు**

**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్,22( వాయిస్ టుడే): కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు సేవచేసే భాగ్యం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని ఆశిస్తున్నానని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా జీవితం తెరచిన పుస్తకం అని ప్రజల పక్షాన నికార్సుగా నిటారుగా కొట్లాడడం మాత్రమే తెలుసని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన అనుభవం ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగ పడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అవినీతిరహిత పాలన అందించడమే నా ధ్యేయం అని కష్ట కాలంలో పార్టీకి పని చేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. బిఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలనను గద్దె దించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని, కరీంనగర్‌లో గంగుల కమలాకర్ అధికార బలంతో కొంత మంది బకాసురులను తయారుచేశాడని మంత్రి అండదండలతో గత పది సంవత్సరాలుగా వారు అందినంత దోచుకున్నారని నరేందర్ రెడ్డి ధ్వజ మెత్తారు.గంగుల అవినీతి పాలనకు వంద రోజులలో చరమ గీతం పాడుతామని నరేందర్ రెడ్డి అన్నారు.విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల కార్డును ఇంటిటికి చేరే విధంగా కార్యాచరణ తీసుకున్నామని,గత మూడు నెలలుగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ద్వారా దాదాపు ముప్పైవేల ఇండ్లు సందర్శించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నామని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే విశ్వా సం వ్యక్తం చేశారని కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో శ్రీధర్ బాబు అధ్యక్షతన రూపు దిద్దుకుంటుందని ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా మ్యానిఫెస్టో ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు సంభందించిన పిఆర్సి, పదోన్నతులు సరియైన సమయంలో జీతాలు రాకపోవడం అంగన్వాడీ,హెల్త్ వర్కర్లు,ఆశావర్కర్లు అన్ని శాఖలలో కాంట్రాక్ట్,అవుట్ సోర్స్ ఉద్యోగుల రెగ్యులరైజ్ వీటన్నిటికి పరిష్కారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావడం వల్లనే సాధ్యమని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్, పొరండ్ల రమేష్,కుర్ర పోచయ్య,మెతుకు కాంతయ్య,పెద్దిగారి తిరుపతి,జీడి రమేష్,చంద్రయ్య గౌడ్, షేక్ శేహెన్ష,మహమ్మద్ భారీ,ముక్క భాస్కర్,మామిడి సత్యనారాయణ రెడ్డి,మిరాజ్,కీర్తి కుమార్,రాజ్ కుమార్, నదీమ్,ఇమ్రాన్,హనీఫ్ పాల్గొన్నారు.



## విద్యార్థి రాజకీయ పార్టీ కార్యాలయం ప్రారంభం

**రైతులకు వేతనం, యువతకు ఉద్యోగాలు**

**జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా నందు నాయక్**

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని స్థానిక సర్దార్ వల్లభాయ్ చౌరస్తాలో వి ఆర్ పి (విద్యార్థి రాజకీయ పార్టీ) మండల కార్యాలయాన్ని జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా నందు నాయక్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు యువతను వాడుకుంటూ బానిసలుగా చేస్తున్నారని యువత విద్యార్థులు మత్తు కు అలవాటు పడడంతో కొన్ని రాజకీయ పార్టీలు యువతను వాడుకుంటూ వారి రాజకీయ పబ్బం గడుపుతున్నారని యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక మత్తు పదార్థాలకు, మత్తు పానీయాలకు బానిస అవుతున్నారని గతంలో అన్ని ప్రభుత్వాలు యువతకు విద్యార్థులకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందాయనివిద్యార్థి రాజకీయ పార్టీ యువత కు మంచి భవిష్యత్ ఇచ్చేందుకు కట్టుబడిందని భావి తరానికి బంగారు బాటలు వేస్తామని అన్నారు.

విద్యార్థి రాజకీయ పార్టీని ప్రజలు గెలిపిస్తే రెండు లక్షల అరవై వేల ఉద్యోగాలకు జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను ప్రచురిస్తామని ప్రతి రైతుకు నెలవారి వేతనం ఇస్తూ వారి పంటను ప్రభుత్వమే అమ్మి లాభాల్లో రైతులకు వాటా ఇస్తామని సాఫ్ట్వేర్ రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగ నియామకాల చెప్పట్టి ద్వారా ప్రభుత్వ ఖజానాకు లక్ష కోట్ల రూపాయల ఆధాయం చేకురుస్తామని పేర్కొన్నారు. యువత విద్యార్థులు తమకోసం తమ భవిష్యత్తు కోసం తన ఓట్లు వీఆర్ పికి ఓటువేసి మీ భవిష్యత్తుకు బంగారు బాటలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల విద్యార్థి రాజకీయ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా నందు నాయక్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లా కన్వీనర్, తుకారాం జిల్లా యువజన అధ్యక్షుడు భూక్యా సుధీర్ జిల్లా వైస్ యూత్ ప్రెసిడెంట్ బానోత్ విష్ణువర్ధన్ ,మండల యూత్ ప్రెసిడెంట్ సురకంటి హర్షవర్ధన్ మరియు నవీన్ స్వామి సూర్య పాల్గొన్నారు.



## ప్రభుత్వానికి అన్ని పనులు చేశాం.. మాపై ఎందుకు ఇంతా కోపం

**ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి**

**పన్నెండవ రోజుకు చేరిన నిరవదిక సమ్మె**

రాయికల్(వాయిస్ టుడే): అంగన్వాడీలను ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె పన్నెండవ రోజుకు చేరుకుంది. ఎంత వేడుకున్నా స్పందించని ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ మేము అనారోగ్యంతో భాధపాడుతున్నాం. మేము మి తెలంగాణ ఆడబిడ్డ లం మమ్మల్ని భాద పెట్టకుండా మా సమస్యలను పరిష్కరించండి ప్లీజ్ అంటూ అవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఉద్యోగులను సుప్రీంకోర్టు ఆదేశాలను సారం పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలి గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో ఓటర్లు సర్వే బాత్రూం సర్వే ల పేర్ల తో మీటింగులు పెడుతూ ఇతర పనులకు అంగన్వాడీలను పరిమితం చేస్తూ విద్యార్థులకు చదువు చెప్పే సమయంలో ఇవ్వకుండా చూస్తున్నారని ఒకవేళ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే విద్యార్థులు ఎందుకు రావడం లేదంటూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆన్లైన్ మాధ్యమాలలో సమాచారాన్ని పొందుపరచుట కష్టంగా మారిందని వెబ్సైట్ లు పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ప్రభుత్వం టి ఎ.డిఎ లు కూడా ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ గుర్తించక అన్యాయంగా అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులకు భాద్యతలు అప్పగించడంతో మనోవేదకు గురు అవుతున్నామని ప్రభుత్వాలు మా సమస్యల పట్ల తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మిట్ట పెల్లి పద్మ, రోజా, లావణ్య, రమాదేవి, పద్మ, రాధ, రమ, ఉమాదేవి,రాజేశ్వరి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలి

**– జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**




రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): గంభీరావుపేట మండల పరిధిలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ తో కలిసి గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలు, లింగన్నపేట, నర్మాల, కోళ్ళమద్ది గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల ప్రారంభానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంభీరావుపేట మండల కేంద్రంలో బీసీ కాలనీలో 168, ఎస్సీ కాలనీలో 104, లింగన్నపేట గ్రామంలో 50, నర్మాల గ్రామంలో 30, కోళ్ళమద్ది గ్రామంలో 17 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాల కల్పన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్లీనింగ్, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, తదితర మైనర్ రిపేర్ పనులు పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు. త్రాగునీరు శాంపిల్ తీసుకుని టెస్టింగ్ చేయాలని, అన్ని బ్లాక్ లకు సక్రమంగా నీటి సరఫరా అవుతుందో లేదో ముందే తనిఖీ చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. కాలనీల్లో ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ లు ఎన్.ఆనంద్ కుమార్, మధుసూధన్, బి.గంగయ్య, పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, సెస్ ఎండీ సూర్యచందర్ రావు, జిల్లా సహకార శాఖ అధికారి బుద్ధ నాయుడు, తహశీల్దార్ భూపతి, ఎంపీడీఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ డీఈ ప్రేమ్ చంద్, ఏఈ లు భాస్కర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఖతగామ గ్రామంలో చిట్యాలఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన సుంకెట పోశెట్టి

భైంసా: నిర్మల్ జిల్లా కేంద్రం భైంసా మండలములోని ఖత్‌గాం గ్రామంలో చిట్యాల ఐలమ్మ విగ్రహా న్ని తెలంగాన రజక ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకెట. పో శెట్టి ఆవిష్కరించారు. ఇ కార్య క్రమానికి స్తానిక సర్పంచ్ డి. రాజు అధ్యక్షతన, సుంకెట. పోశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇ సంధర్భంగా. సుంకేట పోశెట్టి మాట్లాడుతు, ఐలమ్మవిగ్రహాన్ని దాత గా ముందు కచ్చి న సర్పంచ్ రాజును అభినందించారు. ఇదే విధంగా జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిదులు ముందుకు రావాలని అన్నారు. అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు అధికారికంగా, మొక్కు బాడిగా నిర్వహిస్తూ న్నారే తప్ప నిజాయితీ చిత్త శుద్ధి కన బరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . మరియు బీసీ లకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పేరుతో, కులాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపు కొంటున్నారని, ఉదహారానికి, 250ఉచిత విద్యుత్ పథకం లొ ముస్లిం లను చేర్చి బీసీ కుల వృత్తి దారుల కు అన్యాయం చేస్తున్నారని, దీని ద్వారా రజక, నాయి బ్రాహ్మణ కులాలకు మరియు ముస్లిం ల మధ్య చిచ్చు పెట్టిరాజకీయా పబ్బాం గడ్పుతుంటే సహించేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, పద్ధతిని రజక సంఘం గా పూర్తిగా ఖండిస్తు నామని, ఇకనైన ప్రభుత్వం మొండి వైఖరి మార్చు కోకుంటే తీవ్ర పరిణామాలు ఎదురు కోక తప్ప దని హెచ్చ రించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి కి బీసీ కుల వృత్తి దారులు రానున్న అసెంబ్లీ ఎన్నికల లో తెరాస ప్రభుత్వ నికి గద్దె దించాలని అన్నారు. అదె విదంగా ఐలమ్మవిగ్రహాన్నీ టాంక్ బండ్ పై నెల కోల్పాలని, వాషర్ మన్ ఫెడరేషన్ చైర్ మన్ పదవిని నియమించి కెసిఆర్ రజక జాతి పై నిజాయితీ చిత్త శుద్ధి తొ పని చేయాలనీ డిమాండ్ చేశారు. ఇ కార్యా క్రమం లో ప్రత్యేక ఆహ్వా నితులు గా, అసిస్టంట్ ప్రొఫెసర్, రాములు, గంగాధర్, గాజ్జరం, రవి, లక్ష్మణ్, శేఖర్, విట్టల్, బాలాజీ, గ్రామ ప్రజలు వివిడ గ్రామాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.తదనంతరం, అతితు లందరికి శాల్వ లతో సన్మానించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.




## వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణను కుటుంబ సభ్యులు చూడకపోతే చర్యలు...

**– కలెక్టర్ జితేష్ వి పాటిల్**

ఉమ్మడి నిజామాబాద్ బ్యురో సెప్టెంబర్22 (వాయిస్ టుడే): వయోవృద్ధుల పోషణ చేయని వారి (పిల్లలు) వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ లోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా వయోవృద్ధుల కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణను వారి కుటుంబ సభ్యులు చూడకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వృద్ధులు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రక్త పరీక్షలు చేయించుకోవాలని, వీటిని పూర్తిగా ఉచితంగా చేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వయోవృద్ధులు వినియోగించుకోవాలని సూచించారు. వృద్ధులను వారి కుటుంబ సభ్యులు ఇబ్బంది పెడితే జిల్లా సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులకు తెలియజేయాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషణ చేయకపోతే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణపై సలహాలు,సూచనలు అందించాలని కోరారు. వయో వృద్ధులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు ఉచితంగా చేయాలని ప్రతినిధులు సమావేశం దృష్టికి తెచ్చారు. సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డి ఆర్డిఓ సాయన్న, జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బావయ్య, ప్రతినిధులు రాజేశ్వరరావు, బైరయ్య, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ లేఔట్‌లో ప్లాట్ల వేలంపాటకు ప్రణాళిక సిద్ధం చేయాలి

**–జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ శివారులో చేపట్టిన మోడల్ లే ఔట్ లోని ప్లాట్లను వేలం వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో మోడల్ లే ఔట్ పనుల పురోగతిపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ లే ఔట్ లో బీటీ రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్ సదుపాయం, ప్లాంటేషన్, తదితర పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్లాట్లను వేలంపాట వేయడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో నెలకొన్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని ఆర్డీఓ ను ఆదేశించారు. వారం రోజుల్లోగా మోడల్ లే ఔట్ సిద్ధం చేయాలని సూచించారు. సమీక్షలో ఆర్డీఓ ఎన్.ఆనంద్ కుమార్, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, మున్సిపల్ కమీషనర్ అయాజ్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, తహశీల్దార్ షరీఫ్ మోహినుద్దీన్, తదితరులు ఉన్నారు.



## వామ్మో విష జ్వరాలు.. ప్రజాలు జాగ్రత్త

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో చాప కింద నీరులా విషాజ్వరలు మరింత అత్యధిక స్థాయిలో విస్తరిస్తున్నాయి ఇంటికి ఒకరు లేరా ఇద్దరు మలేరియా డెంగ్యూ బారిన పడుతున్నారు. ముందస్తుగా కాలనీలో ఆంటీ లార్వా పిచుకారి చేయించాల్సి ఉండగా వైద్యశాఖ నిర్లక్ష్యంతో అది జరగలేదు కాగ సానిటేషన్ నిమిత్తం గ్రామపంచాయతీలకు ఇచ్చే అతి తక్కువ నిధులను కూడ వైద్యశాఖ విడుదల చేయలేదు దాంతో ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ప్రజలు అసౌకర్యానికి గురైతే సేవల పట్ల ప్రజలకు నమ్మకం కల్పించాల్సింది పోయి బాహాటంగా ప్రజలనే విమర్శిస్తున్నారు. ఒకప్పుడు వైద్యం అంటే గొప్ప సేవ ప్రాణాలు రక్షించే డాక్టర్ ను దేవునిల చుచేవారు కానీ ఇప్పుడు వైద్యం అత్యంత ఖరీదు కావడంతో ప్రభుత్వ వైద్యులకు సొంత ఆసుపత్రుల మీద ఉన్న శ్రద్ధా ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహించడం పట్ల లేదు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో అనేక సౌకర్యాలు ఉండాల్సిన ఉండగా అవి లేకపోవడంతో ఇప్పటికీ రక్త నమూనా పరిస్థితి పరీక్షల కోసం జగిత్యాలకు పంపించాల్సిన దుస్థితి దాపురించింది నిర్ధారణ కోసం ఒకటి లేదా రెండు రోజులు నిరిక్షించవల్సిన పరిస్థితి ఉంది. టెస్టులు అత్యవసరమైతే ప్రైవేటు వారిపై ఆధారపడవలసిన వస్తుంది. అలాగే విష జర్వల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి జర్వల నివారణ చేపట్టడంలో పూర్తిగా వైద్యశాఖ విఫలమైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 23 సెప్టెంబరు, 2023



## మార్కండేయ ఆలయంలో కుంకుమ పూజ

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పద్మశాలి సేవ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయంలో ప్రతిష్టించిన గణపతి మండపంలో పద్మశాలి కులబంధవుల సంక్షేమం కోసం నియమనిష్టలతో మాతలచే కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఇట్టి పూజలలో సుమారుగా 150 మంది మహిళలు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపాలి

కామారెడ్డి పట్టణం (వాయిస్ టుడే): దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గ ప్రసాద్ అన్నారు. కామారెడ్డి జిల్లాకు నూతనంగా వచ్చిన మహిళా, శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిగా చార్జి తీసుకున్న బాబయ్య కు శుక్రవారం విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేసి మార్యదపూర్వకంగా కలిసి గత అదికారుల మాదిరిగానే దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్,పుర్ర బాల్ రెడ్డి, ఈశ్వర్, రాజమౌళి, నాగరాజు పంతులు, సిద్ధిరాములు, నరేష్, కోండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక జిపి కార్మికుని ఆత్మహత్య

కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 22 ( వాయిస్ టుడే) : కడుపునొప్పి భరించలేక గ్రామపంచాయతీ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొట్టిగిని పరుశురాం (30) అనే యువకుడు గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికునిగా పని చేస్తున్నాడు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ ఎన్ని ఆస్పత్రులు తిరిగిన కడుపునొప్పి తగ్గకపోవడంతో శుక్రవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్,బిజెపి నాయకులు

### - కండువా కప్పి ఆహ్వానించిన ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లి వెంకటాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి పలువురు కార్యకర్తలు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. ఈ సందర్భంగా వారిని ఆది శ్రీనివాస్ కండూవా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యకులు సంగస్వామి, వెంకటాంపల్లి నూకాలమర్రి ఎంపీటీసీ బొడ్డు రాములు శంకరమ్మ, వేములవాడ రూరల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రొండి రాజు, వెంకటాంపల్లి మాజీ సర్పంచ్ బండ శ్రీనివాస్, వంగ మల్లేశం , ఎల్లగౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏడపెల్లి అనిల్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రొమాల జగదీశ్వర్, సామల్ల భాస్కర్, పోత్తూరి సంపత్, సామల్ల రాజు, మండల మీడియా కోడ్డినేటర్ ప్రభాకర్, సత్యనారాయణ రెడ్డీ, కొమ్మోజు గోపాల్, వెలిచాల మల్లేశం, వార్డ్ మెంబెర్ వొళ్ళం రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పట్ల బీజేపీ సర్కారు నిర్లక్ష్యం

**చట్టసభల్లో బీసీలకు 33% రిజర్వేషన్ ఎప్పుడు**

**మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలు, ముస్లిం మహిళలకు కోటా కల్పించాలి**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు: అనీఫ్ మొహమ్మద్**



కామరెడ్డి పట్టణం (వాయిస్ టుడే): బీసీల పట్ల కేంద్రంలోని బీజేపీ సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ అమలు ఇంకెప్పుడని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అనీఫ్ మొహమ్మద్ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలు, ముస్లిం మహిళలకు కోటా లేకపోవడం సిగ్గుచేటు. మహిళా బిల్లు అసంపూర్ణంగా ఉందని ఈ విషయాన్ని పార్లమెంటు సాక్షిగా రాహుల్ గాంధీ ప్రస్తావించారని అనీఫ్ మొహమ్మద్ అన్నారు. అదేవిధంగా మహిళా బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా జనగణన డిలిమిటేషన్ చేసక తప్పదనడం కేంద్ర ప్రభుత్వం తీరును చూస్తే వింతగా అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. లోక్ సభ విధాన సభలో భారతీయ మహిళలకు రిజర్వేషన్స్ ఇచ్చి ఈ బిల్లులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం బీసీ జనగణన చేపట్టి, ఇప్పటికైనా దేశ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి చట్ట సభల్లో రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలు, ముస్లిం మహిళలకు కోటా రిజర్వేషన్ బిల్లులో పొందుపరచాలని, బీసీ కుల గణన చేపట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని వారు కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో పాలన స్థంభించింది

**ప్రభుత్వ పథకాల కార్మికులు, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలి**

**ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**

**కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టిన మిడ్డేమీల్స్ కార్మికులు**



కొత్తగూడెం/సెప్టెంబర్ 22(వాయిస్ టుడే): రాష్ట్ర వ్యాప్తంగా న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం, ముఖ్యమంత్రి హామీల అమలుకోసం స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ అనుబంద శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మెబాటపడుతుంటే పాలకులు పట్టించుకునే పరిస్థితిలో లేరని, రాష్ట్రంలో పాలకులు ఉన్నారా లేరా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.3వేల గౌరవ వేతనం అమలు, పనిభద్రత, పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో మిడ్డేమీల్స్ మహిళా కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. సమ్మె సందర్భంగా కలెక్టరేట్ ధర్నా చౌక్ ఏర్పాటు చేసిన నిరసన దీక్షల శిభిరాన్ని శుక్రవారం నరాటి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలతోనే సరిపెట్టుకుంటున్నాడని, కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు, హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని, కనీసం చట్టబద్ద జీవోలు కూడా అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని విమర్శించారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి ప్రస్తుత ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మద్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా, వంట బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తుండటంతో కార్మికులు అప్పుల భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్ వంట కార్మికులను సైతం అప్పులపాలు చేసి చోద్యం చుస్తున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెంచిన వేతనాలు అమలు చేయడంతోపాటు బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించాలని, పనిభద్రత, చట్టపరమైన హక్కులు అమలు చేసిన ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆవునూరి మధు దీక్షల శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వేల్పుల మల్లికార్జునావు, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్పావతి, ప్రభావతి, మంగ, రాధ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మె పోరాటానికి సంఘీభావం : డిమాండ్ల పరిష్కారంకోసం అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నిర్వహిస్తున్న సమ్మె సందర్భంగా కలెక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన నిరసన శిభిరాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు జారె ఆదినారాయణ, ములకలపల్లి మాజీ జడ్పిటిసి బత్తుల అంజి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆవునూరి మధు సందర్శించి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డిమాండ్లు పరిష్కరించడం ద్వారా సమ్మెను విరమింపచేయాలని డిమాండ్ చేశారు.



## చంద్రయాన్ 3 ఫ్లెక్సిలతో ఏర్పాటుచేసిన గణేశునికి పూజలు నిర్వహించిన ఉమ్మడి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దపెదర్ రాజు

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో సెప్టెంబర్22 (వాయిస్ టుడే): జిల్లా పరిషత్ కార్యాలయంలో చంద్రయాన్ 3 ఫ్లెక్సి లతో ఏర్పాటుచేసిన గణేశునికి పూజలు నిర్వహింవి ఉమ్మడి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దపెదర్ రాజు హాజరైన రామారెడ్డి మండల పరిషత్ అధ్యక్షులు దశరథ్ రెడ్డి, నిజం సాగర్ నాయకులు దుర్గా రెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్ రెడ్డ, సతీష్ నగర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను సందర్శించిన ఏం ఎల్ సి పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం లోని పెద్ధం పల్లి, మచినపల్లి, జగ్గయ్య పల్లె, బిజిగిరి షరీఫ్, తనుగుల, వావిలాల, నగురం, మడిపల్లి, అంకుసపుర్, కొరపల్లి, సైదాబాద్, మరియు తదితర గ్రామాల్లోని పలు గణపతి మండపాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఏం ఎల్ సి పాడి కౌశిక్ రెడ్డి మరియు జమ్మికుంట జెడ్ పి టి సి శ్రీ రామ్ శ్యామ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పలు గ్రామాల ప్రజలు, బి ఆర్ ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వినాయక మండపం వద్ద కుంకుమ పూజ

కరీంనగర్ సెప్టెంబర్ 22(వాయిస్ టుడే)కరీంనగర్ నగరంలోని 21వ డివిజన్ సీతారాంపూర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో వినాయక నవరాత్రుల్లో భాగంగా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. కుంకుమ పూజ అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ లకు మద్దతు తెలిపిన తుడుందెబ్బ నాయకులు



కొత్తగూడెం/సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) : కొత్తగూడెం బస్టాండ్ అమరవీరుల స్తూపం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న 12 వ రోజు దీక్షలకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి( తుడుందెబ్బ ) మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు మాట్లాడుతూ అంగన్వాడీల తో వెట్టి చాకిరీ చేపిస్తూ, ఎలక్షన్ పని బిఎల్ వో చేపిస్తూ, పనికి తగ్గ వేతనం ఇవ్వటం లేదని, వారి న్యాయ పరమైన డిమాండ్ పరిష్కరించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతి రిపోర్ట్ చేసేది వారే అని, చిన్న చూపు చూడటం తగదని, 26000 వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు , ఆయాలకు 5 లక్షలు ఇవ్వలని,గత 11 రోజులుగా దీక్షలు , ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవటం దారుణం అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు పాయం లక్ష్మినర్సు, చుంచుపల్లి మండల అధ్యక్షులు కోరం కృష్ణ, సురపక మురళి, కోరం కాంతమ్మ, కుంజా రవి, వెంకన్న, శ్రీకాంత్, నందిని,విజయ తదితరులు పాల్గొన్నారు.

## రామక్కపేట గురుకుల పాఠశాల వద్ద టవర్ ఎక్కి రిపేరు చేస్తుండగా జారిపడిన యువకుడు



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 22,: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో శుక్రవారం గురుకుల సాంఘిక పాఠశాల వద్ద కమ్మరి రంజిత్ కుమార్ అనే యువకుడు ఇంటర్నెట్ పనుల కొరకు హాస్టల్లోని పవర్ ఎక్కి రిపేరు చేస్తుండగా కాలుజారి ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు ఇతని స్వగ్రామం చేగుంట మండల పరిధిలోని పులి తిమ్మాయిపల్లి గ్రామంగా గుర్తించారు సహాయకుల అందించిన సమాచారంతో దుబ్బాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి తరలించారు.

## అధికార బీఆర్ఎస్ పార్టీకి షాక్... కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 22 ( వాయిస్ టుడే) మండలంలోని తిప్పపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అ పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి రాజీనామా చేసి మాజీ మంత్రి,మాజీ మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ సమక్షంలో శుక్రవారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాషబ్బీర్ అలీ మాట్లాడుతూ కెసిఆర్ జిమ్మిక్కులు ముందే గ్రహించి కాంగ్రెస్ పార్టీ తోటే అభివృద్ధి సాధ్యమని పెద్ద ఎత్తున అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బి ఆర్ ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, దుర్గా రెడ్డి, సీనియర్ నాయకులు సాయి రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగారెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి, తిప్పపూర్ గ్రామ అధ్యక్షులు ధర్మయ్య, తిప్పపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరిచంద్ర రెడ్డి, సాయి రెడ్డి తతిదరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులను చర్చలకు పిలిచి వారి యొక్క సమస్యలు పరిష్కరించాలి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో : వర్షం కురుస్తున్న, వర్షాన్ని కూడా లెక్కచేయకుండా అంగన్వాడి ఉద్యోగులు సమ్మె టెంట్ కింద గొడుగులతో నిరసన తెలపడం జరుగుతుంది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ రాజమణి మాట్లాడుతూ, గత 11 రోజుల నుంచి అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తుంటే, తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడి టీచర్లు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సమ్మె చేస్తున్న కాలంలో చర్చిలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత పది రోజుల నుంచి సమ్మె చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని ఇతని కోరారు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ 10 లక్షలు, హెల్పర్లకు రూ 5 లక్షలు చెల్లించాలి. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయిచాలి.60 సంవత్సరాల దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వల్లంటరి రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలి. ప్రమాద బీమా సౌకర్యం 5లక్షలు చెల్లించాలి. సమ్మె నోటీసులో తెలియజేసిన ఇతర డిమాడ్స్ అన్నింటిని పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో CITU అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సభ్యులు శైలజ,జిల్లా నాయకులు హేమలత నర్సమ్మ, దేవిక, లావణ్య, రమ్య యూనియన్ జిల్లా నాయకులు రామ, సుగ్న, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు పెండింగ్ పనులు అనుమతులపై సమావేశం

**బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని నిర్ణయం**

**మంత్రి కేటీఆర్‌తో సమావేశమైన శాసనసభ్యులు చెన్నమనేని రమేష్**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): వేములవాడ నియోజకవర్గంలో పెండింగ్ పనుల నిధుల మంజూరీ అనుమతులకు రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ని కలిసి వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, పనుల పురోగతి, పెండింగ్ పనుల అనుమతులు, కొరకు వినతిపత్రాలు సమర్పించి వివరించారు. నియోజకవర్గంలో ప్రధానంగా కలికోట సూరమ్మ చెరువు అనుమతులు, తాంద్రియాల - కొడిమ్యాల, మోహన్ రావు పేట - దేశాయ్ పేట డబల్ రోడ్లు తో పాటు మిగిలిన మిగిలి వున్న ప్రధానమైన రోడ్స్, రాళ్ల వాగు ప్రాజెక్ట్, మన్నేగూడేం లో జూనియర్ కాలేజ్ ఏర్పాటు, అవసరమైన కొత్త పాక్స్ కేంద్రాల అవకాశాలు, భీమారం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, రుద్రంగీలో జూనియర్ కాలేజ్, 30 పడకల ఆసుపత్రి, చందుర్తి - మొత్కురావు పేట ఫారెస్ట్ అనుమతులు, మిగిలివున్న ఎల్లంపల్లి పనులు, కొనారావుపేట మండలం బైఫర్ కేషన్, మండలంలో 52 కోట్లతో బ్రీడ్జీల నిర్మాణానికి, ముంపు గ్రామాలకు అవసరమైన 30 కోట్ల నిధులు, సంకెపల్లి 45 ఇండ్లు, శాబాష్ పల్లి ,- నంది కమాన్ వరకు రు. 43 కోట్లతో డబల్ రోడ్ నిర్మాణం, ముంపు గ్రామాల యువతకు ఉపాధి, దేవాలయాభి వృద్ధి కొరకు బడ్జెట్లో 50 కోట్ల మంజూరు, రు. 30 కోట్లతో పట్టణంలో రోడ్ వైడినింగ్, పట్టణంలో మిగిలి వున్న రోడ్, డ్రెయిన్ల నిర్మాణాలకు 20 కోట్లు, 31 కోట్లతో సినారె భవన నిర్మాణం, నిర్మాణంలో వున్న 144 ఇండ్ల నిర్మాణానికి అవసరమైన రు. 2 కోట్ల మంజూరు, రైల్వే లైన్ బాధితుల నష్ట పరిహారం చెల్లింపు, పల్లె గుట్టలు, నియోజకవర్గంలో ప్రధాన మైన రోడ్లు, బ్రిడ్జీల అనుమతులు, పరిపాలన సౌలభ్యం కొరకు మండలాల ఏర్పాటు, పాక్స్ సెంటర్ల బైఫర్కేషన్, బావుసాయి పేట స్లూయిస్, రంగాపూర్ ప్రాజెక్ట్ ఆధునీకరణ అనుమతులు తండాల్లో రోడ్లు, మొదలగువాటిపై నివేదికలు, వినతిపత్రాలు సమర్పించి చర్చించారు.

ఈ సమస్యలకు మంత్రి కేటీఆర్ స్పందిస్తూ ఈ ప్రధాన పనుల అనుమతులకు వెంటనే సీఎం దృష్టికి తీసుకు వెళ్లి నిధుల మంజూరీ కొరకు కృషి చేస్తానని తెలిపారు. శాసనసభ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని త్వరలో శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ నాయకత్వంలో జరిపి తగు నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించి మండల ఎన్నికల సమన్వయ కమిటీల ద్వారా పార్టీ విజయానికి సన్నద్ధం కావాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. సమావేశంలో మంత్రి కేటీఆర్ తో పాటు పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ బి. వినోద్ కుమార్ , నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ అధ్యర్యంలో నీటి శుద్ధి యంత్రం విరాళం

రఘునాథపల్లి,సెప్టెంబర్ 22, (వాయిస్ టుడే): లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆద్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు పండి శంకర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు కూరెళ్ళ ఉపేందర్ గుప్త మనుమరాండ్లు శ్రీ వర్షిణి,అశ్మిత ల జన్మదినం సందర్భంగా స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో నీటి శుద్ధి యంత్రం ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేసి మరోసారి వారి సేవా తత్పరతను చాటుకున్నారు. అనంతరం చైర్మన్ ఉపేందర్ గుప్త మాట్లాడుతూ...తమ కుటుంబం సభ్యుల జన్మదినం సందర్భంగా ఆరోగ్య కేంద్రం లో నీటి శుద్ధి యంత్రం విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ శంకరయ్య , లక్ష్మణ్ , వేదకుమార్, ప్రదీప్ కుమార్, రాజు, శ్రీనివాస్, కృష్ణ, మునిరాజ్, కర్ణాకర్,నవీన్ కుమార్, రహీం, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

**సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని**

కొత్తగూడెం/సెప్టెంబర్ 22 (వాయిస్టుడే): సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలకి ఆదర్శమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటుచేసిన పలు మండపాలను శుక్రవారం సందర్శించి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కునంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ, పాటిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారత దేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేశాలకు దూరంగా ఉంటారని తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. ఉత్సవ కమిటీలు భారీ మొత్తాన్ని వెచ్చించి ఉత్సవాలు జరుపుకోవడంతోపాటు పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం సాంప్రదాయమని, ఈ సాంప్రదాయాన్ని భవిష్యత్తులో కొనసాగించి పలువురికి ఆదర్శంగా నిలవాలని, పోలీసు, రెవిన్యూ శాఖల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలకు హాజరైన కూనంనేని ని కమిటి సభ్యులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, కోరే కృష్ణ, జకరయ్య, రాకేష్, ఎండి పాషా, కిట్టు, నాగయ్య, రవి, వీరయ్య, అశోక్, సాయి పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో 12వ రోజుకు చేరిన అంగన్వాడి ఉద్యోగుల సమ్మె



దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 22: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరింది, ఈ సందర్భంగా సిఐటియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కదలికలు లేకపోవడం బాధాకరమన్నారు వెంటనే అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు కనీస వేతనం 26 వేలు ఇచ్చి ఉద్యోగ భద్రతను ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## రామేశ్వర్‌పల్లిలో లవ్ ఫెయిల్యూర్ సినిమా షూటింగ్

కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 22 ( వాయిస్ టుడే): మండలంలోని రామేశ్వర్ పల్లి లో లవ్ ఫెయిల్యూర్ సినిమా షూటింగ్ సందడి నెలకొంది. హైదరాబాద్ కు చెందిన గన్ ఫోక్స్ వారు నిర్మిస్తున్న సినిమా షూటింగ్ ను గురువారం రాత్రి నుండి ఏకధాటిగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సినిమా షూటింగ్లో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి-రాజమణి దంపతులు సినిమాలో దంపతుల పాత్రలు చేశారు. రామేశ్వర్ పల్లెలో సినిమా షూటింగ్ తీయడం పట్ల గ్రామస్తులు ఆసక్తిగా చూస్తున్నారు. డైరెక్టర్ రాజా నరేంద్ర ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చిత్రంలో హీరో హీరోయిన్లుగా గన్, మేఘన, శ్రీను గౌడ్ పాల్గొన్నారు.

## శంకర్పల్లి కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి మహేందర్ రెడ్డి



చేవెళ్ల...సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): శంకర్‌పల్లి మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్ గౌడ్ మాతృమూర్తి ఇటీవల మరణించారు. శుక్రవారం పట్టణంలోని కౌన్సిలర్ నివాసంలో జరిగిన ఏకాదశ దినకర్మ కార్యక్రమానికి మంత్రి మహేందర్ రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, సొసైటీ చైర్మన్ బద్ధం శశిధర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మృతి వనం కోసం దేశం మొత్తం గ్రామాల నుండి మట్టి సేకరణ



## అమృత కళశంలో మట్టిని సేకరించిన కాటిపల్లి

కామారెడ్డి / రాజంపేట (వాయిస్ టుడే): రాజంపేట మండలంలోని పోందుర్తి, శివాయిపల్లి, పెద్దయిపల్లి, తలమడ్ల, ఆరేపల్లి లతో పాటు రాజంపేట మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ లో నిర్మించబోయే అమరవీరుల స్మృతీ వనం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా వివిధ కుల సంఘాలు, మహిళల నుండి అమృత కళశంలో మట్టిని సేకరించిన బిజెపి కామారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జ్ కాటిపల్లి వెంకటరమణారెడ్డి. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధులు, సైనిక అమర వీరుల త్యాగాలకు గుర్తుగా దేశ రాజధాని ఢిల్లీ లో నిర్మించే స్మృతి వనం కోసం దేశం మొత్తం గ్రామాల నుండి మట్టి సేకరణ కార్యక్రమం దేశ ప్రధాని నరేంద్రమోదీ గారు చేపట్టారని అందులో బాగంగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజల నుండి మట్టి సేకరిస్తున్నామని ఈ కార్యక్రమంలో మహిళలు, కుల సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి దేశ భక్తిని చాటుకుంటున్నారని అన్నారు. అమరుల త్యాగాలను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలనే సదుద్దేశంతో మోదీ ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు.



## రామేశ్వర్‌పల్లిలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ఉత్సవాలలో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా భజన కార్యక్రమాలతో వినాయకుని పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాణాల అమృత రెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షుడు లింగారెడ్డి సభ్యులు రామ్ రెడ్డి, పెద్ద ఎత్తున యూత్ సభ్యులు పాల్గొన్నారు.




## శ్రీ రామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా, సెప్టెంబర్ 22: భువనగిరి పట్టణం ఆజాద్ రోడ్ లో శ్రీ రామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. అనంతరం శ్రీరామ భక్త భజన మండలి వారు అన్నదానం నిర్వహించారు. అన్న ప్రసాదనికి పట్టణములోని ప్రముఖులతో పాటు పిల్లలు, పెద్దలు, భక్తులు,అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో పాల్గొని భోజనాలు చేశారు. మండపం వద్ద భక్తులు వచ్చి గణనాధుని దర్శనం చేసుకొని స్వామి వారి ఆశిష్షులు పొందారు. ఈ కార్యక్రమంలో సిద్దుల శివ, వంగరి లక్ష్మీనారాయణ, పోల్కం అశోక్, కాటారం సంతోష్, దొంత లక్ష్మణ్, దొంత నరేష్, వంగరి భాస్కర్, కట్టారం సాయి, వెల్దుర్తి శ్రీనాథ్, వెల్దుర్తి వంశీ, చిక్క భాస్కర్, కొల్లోజు సతీష్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన నిధులు మళ్లింపు నిలిపివేత!

**మంత్రి కేటీఆర్‌ని కలిసి నిధుల మళ్లింపు ఆపాలని కోరిన శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు**

వేములవాడ, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి 5 కోట్ల నిధులు జిల్లా అయిన కామారెడ్డికి తరలించడానికి వ్యతిరేకిస్తూ వేములవాడ పట్టణ జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పిలుపుమేరకు రేపు బందు జరగనున్న సందర్భంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే రమేష్ బాబు మంత్రి కేటీఆర్ ను కలిసి నిధుల మళ్లింపు ఆపాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే రమేష్ బాబు మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి రాజు, యితర ముఖ్య నాయకులు మంత్రి కేటీఆర్ ని కలిసి రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం నుండి రు. 5 కోట్ల నిధులను కామారెడ్డికి బదిలీ చేసే ప్రక్రియని నిలుపుదల చేయాలని కోరగా మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి నిధుల మళ్లింపును నిలిపి వేయడం జరిగింది. అలాగే వేములవాడ దేవస్థాన అభివృద్ధికి కట్టుబడి వున్నామని తెలిపారు. ప్రస్తుతం 67 కోట్లతో బద్ధి పోచమ్మ దేవాలయం, బండ్ సుందరీకరణ, దేవస్థాన వసతి గదుల నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో గుడి చెరువుకు, ధర్మ గుండానికి, పట్టణ రోడ్లకు సుమారుగా 190 కోట్లు ఖర్చు చేశామని త్వరలో సీఎం వేములవాడ పర్యటన సందర్భంగా సమగ్రమైన ప్రణాళికా నిదులపైన ప్రకటన వుంటుందని అన్నారు.



## ఎమ్మెల్సీ కవితని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జాగృతి బృందం

కరీంనగర్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): భారత్ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాగృతి బృందం భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో మహిళ బిల్లు చర్చకు తీసుకొచ్చిన ఘనత ఖచ్చితంగా ఎమ్మెల్సీ కవితకే దక్కింది. మహిళా బిల్లుకై ఢిల్లీలో కల్వకుంట్ల కవిత జంతర్ మంతర్ దీక్షలో కరీంనగర్ జిల్లా జాగృతి బాధ్యులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జాడి శ్రీనివాస్ జాగృతి కార్యకర్తల పలు సమస్యలను కవిత దృష్టికి తీసుకెళ్లారు. సాహిత్యరత్న జాతీయ అవార్డుకు ఎంపికైన జాడి శ్రీనివాసును కవిత అభినందించారు. కవిత ను కలిసిన వారిలో భారత్ జాగృతి జిల్లా అధ్యక్షులు జాడి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శిలు బాలసంకుల అనంతరావు, ఠాకూర్ సంగ్రామ్ సింగ్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ అంకం శివరాణి, విద్యార్థి విభాగం జిల్లా కో-కన్వీనర్ సత్తు సంతోష పటేల్, మహిళా విభాగం జగిత్యాల జిల్లా కన్వీనర్ జమున, జాగృతి పెద్దపెల్లి జిల్లా సీనియర్ నాయకులు సలేంద్ర కొమరయ్య,చంద్రశేఖర్, రజిత పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులు,రక్షణకు నిరంత పోరాటాలు

**ఈనెల 29న "ఛలో ఢిల్లీ" ఆందోళన**

**పీటీఐ ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు**

**ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ తీర్మానం**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాటాలు నిరంతరం కొనసాగించాలని, సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ తీర్మానించింది. ఐఎఫ్ డబ్ల్యూజే 125వ వర్కింగ్ కమిటీ సమావేశాలు ఈనెల19,20 తేదీలలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మధుర జిల్లా బృందావన్ లో జరిగాయి. స్థానిక బృంద ఆనందం రిసార్ట్ లో ఐఎఫ్ డబ్ల్యూజే ఉపాధ్యక్షుడు దివంగత ఇష్తిదా భట్టి స్మారక ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశాలలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రస్తుతం దేశంలో మీడియా రంగం, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపారు. మీడియా సంస్థ యాజమాన్యాల ధోరణులు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత అధ్యయనం చేసి కార్యాచరణ రూపొందించాలని సమావేశం నిర్ణయించింది. జర్నలిస్టుల వేతనాలకు సంబంధించి కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియా కౌన్సిల్ గా మార్చాలని డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని సమావేశం డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు కొన్నేళ్లుగా అమలవుతున్న రైల్వే రాయితీ పాస్ లను కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసిందని, దీని వల్ల రైలు ప్రయాణంలో జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, నిలిపి వేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీని పునరుద్ధరించాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఆయా డిమాండ్ల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈనెల 29న "ఛలో ఢిల్లీ" కార్యక్రమం చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పాలక మండలిలో జర్నలిజం వృత్తికి సంబంధం లేని వ్యక్తులు జొరబడ్డారని, అలాంటి వాళ్ళను తొలగించాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాతో పాటు ఆన్ లైన్ మీడియాను కూడా చట్టం పరిధిలోకి తీసుకువచ్చి మీడియా కౌన్సిల్ లో చేర్చాలని, ఇందు కోసం కొత్త మీడియా కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు డిసెంబర్ లో నేపాల్ సరిహద్దులోని బీహార్ రాష్ట్రంలో గల సీతామడి లో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కె. విక్రమ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలలో ఉత్తర ప్రదేశ్ జైళ్ళు, హోంగార్డుల శాఖ మంత్రి ధర్మవీర్ ప్రజాపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అన్ని రంగాలలో పని చేస్తున్నవారు మానవతా దృక్పథంతో పని చేస్తూ సమాజానికి సాకారాత్మక సందేశం అందించాలని పిలుపునిచ్చారు. త్యాగం, సత్యం, మానవత, ధయ, ప్రేమ పెరగాలి. కానీ ఈర్ష్య, వ్యక్తిగత స్వార్థం పెరిగి, తప్పుడు పనుల వైపు వెళ్ళడం వల్ల సమాజంలో అనేక రుగ్మతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో పేరుకుపోయిన అనేక రుగ్మతలను రూపుమాపే శక్తి పాత్రికేయులకు ఉందని, ఆ శక్తితో సమాజంలో మంచి మార్పుకోసం పాత్రికేయులు కృషి చేయాలని కోరారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అనేక జైళ్లను సంస్కరించామని చెబుతూ...జైళ్ళ సంస్కరణలపై అనేక విషయాలను వివరించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విపిన్ దులియా, ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, మోహన్ కుమార్, తెలంగాణ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, నేషనల్ కౌన్సిల్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ మహమ్మద్ యూసుఫ్ ఉత్తర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల్లో పలువురు ఐఎఫ్ డబ్ల్యూజే నాయకులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.





## కామారెడ్డిలో పలు విశేష పూజలందుకున్న గణనాధులు

కామారెడ్డి పట్టణం, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): ఏ పూజ, ఏ శుభకార్యమైన ముందు వినాయకుడిని ఎందుకు పూజిస్తారో తెలుసా? వినాయకుడు హిందూమతంలో ఆరాధించబడే మొదటి దేవుడిగా పరిగణించబడ్డాడు. ఏదైనా పూజ లేదా శుభకార్యం ప్రారంభించే ముందు గణేశుడిని ముందుగా పూజిస్తారు. వినాయకుడిని పూజించకుండా ఏ శుభకార్యము జరగదని నమ్ముతారు. ఏదైనా పూజ, శుభకార్యానికి మందు గణేషుడిని పూజిస్తారని, గణేశుడి ఆశీర్వాదము లేకుండా ఏ పని పూర్తి కాదని శివుడు ప్రకటిస్తాడు. అలాంటి గణనాథుడని పూజ చేయడానికి అందరూ ఇష్టపడతారు. అందులోనూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎన్నో సంవత్సరాల నుండి హైలెట్గా నిలుస్తాయి. భారీ గణపతి విగ్రహాలు, అందమైన డెకరేషన్లు, అందమైన రైటింగ్, డప్పులు, బ్యాండ్, డోల్, డీజే లతో మొదటి రోజు మొదలుకొని శోభాయాత్ర వరకు అంగరంగ వైభవంగా కామారెడ్డిలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలంటే కామారెడ్డి ప్రజలే కాకుండా చుట్టుపక్కల జిల్లాల వారు కూడా వచ్చి కామారెడ్డిలో వీక్షిస్తారంటే విషయం ఈ పాటికే అర్థమయ్యు%శీ%టుంది కామారెడ్డి లో ఎంత ఘనంగా నిర్వహిస్తారనేది. రోజు గణపతి మండపాల వద్ద పలు విశేష పూజలు, హోమాలు, యాగాలు, కుంకుమార్చనలు, అన్నదానాలు, అర్చనలు, అభిషేకాలు, వ్రతాలు, మాల ధారణలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక విశేషాలు కామారెడ్డి నవరాత్రి ఉత్సవాలలో జరుగుతుంటాయి. నవరాత్రి ఉత్సవాలలో కామారెడ్డిలో 12 నుంచి 15 రోజులు ఆకట్టుకునే షాపింగ్ దుకాణాలు వెలుస్తాయి. ఎగ్జిబిషన్లు కూడా నిర్వహిస్తారు. ఎన్నో సంవత్సరాల నుండి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆనవాయితీగా వస్తున్న అందమైన గణపతులకు, డెకరేషన్లకు, లైటింగ్లకు, పూజలకు, మొదటి, రెండవది, తృతీయ బహుమతులను ప్రధానం చేస్తారు. దీనికి చాలా సంఘాలు పోటీ పడుతుంటాయి. ఈ రోజు శుక్రవారం కావడంతో పలు గణపతి మండపాల వద్ద కుంకుమార్చన పూజలు, యాగాలు, హోమాలు, అన్నదానాలు, నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చూస్తే ప్రజలు సంతోషంతో సంబరాలు జరుపుకుంటారు.



## అన్నం పారేయవద్దు పంచి పెడదాం

-అన్నదానం చేయగా మిగిలిన ఆహార పదార్థాల పంపిణీ

-ఏదైనా ఫంక్షన్ హాళ్ళో తినే ఆహారపదార్థాలు మిగిలితే

- మై వేములవాడ చారి ట్రబుల్ ట్రస్ట్ కి ఇయ్యండి

- యాచకులకు అన్నార్తులకు అన్నదానం చేద్దాం

వేములవాడ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) అన్నదానం మహాదానం ఆకటితో అలమటించే యాచకులకు అన్నార్తులకు కడుపు నింపేందుకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ముందుంది శుక్రవారం రోజున వినాయక మంటపాల్లో అన్నదానం చేయగా మిగిలిన ఆహారపదార్థాలు తీసుకొని వచ్చి రాత్రి వేళల్లో దేవస్థానం పరిసర ప్రాంతాల్లో ఉన్నటు వంటి దాదాపు 100మంది అన్నార్థులకు యాచకులకు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పొలాస రాజేందర్, నక్క వేణు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ భారీ ర్యాలీ

కొత్తగూడెం/సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ లక్ష్మీదేవిపల్లి మండలం లోని మార్కెట్ యార్డ్ నుండి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు పార్టీలకతీతంగా భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో అరెస్ట్ అయిన విషయం విధితమే. ఈ అరెస్టును ఖండిస్తూ కొత్తగూడెంలోని రాజకీయ అఖిలపక్ష నాయకులు, పలు స్వచ్ఛంద సంఘాలు చంద్రబాబు అభిమానులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఏడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, తాళ్లూరు వెంకటేశ్వరరావు, జేబీ శౌరి, జేవీఎస్ చౌదరి,భాగం మాధవరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన వృద్ధ మహిళను కాపాడిన బ్లూకోల్ట్స్ పోలీసులు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబద్ మండల కేంద్రానికి చెందిన పిల్లి చంద్రవ్వ, 58 సం"లు అనే వృద్ధ మహిళ కుటుంబ సమస్యల కారణంగా మనస్థాపానికి గురై మధ్యాహ్నం 1:00 గంటల ప్రాంతంలో ముస్తాబద్ లోని పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి చెరువులో దుకగా అది చూసిన ఒక వ్యక్తి బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ బాలాశ్రీనివాస్ కు ఫోన్ ద్వారా తెలియజేయగా వెంటనే బాలాశ్రీనివస్ స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సదరు వృద్ధ మహిళలను కాపాడి ముస్తాబద్ మండల కేంద్రంలోని పీపుల్స్ ఆసుపత్రికి తరలించడాం జరిగింది.ఎస్.ఐ శేఖర్ రెడ్డి చంద్రవ్వ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి చంద్రవ్వ ను కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగింది. సకాలం లో స్పందించి మహిళ ప్రాణాలు కాపాడిన ముస్తాబద్ బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ బాలా శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.



## కాంగ్రెస్ కౌన్సిలర్ల పర్యటనతో రాయగిరిలోని మురుగు కాలువను పరిశీలించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి) :- రాయగిరి లో ఉన్నటువంటి మురుగు కాలువ సమస్యను నిన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల బృందం పర్యటించడంతో నేడు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అధికారుల బృందంతో పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ అక్కడ ఉన్నటువంటి సమస్యలను అధికారులకు వివరించారు. సమస్య ఉన్న ప్రదేశాన్ని అధికారులు పాదయాత్ర ద్వారా ప్రజల సమక్షంలో సమస్యను తెలుసుకుని ప్రస్తుతానికి బాలంపల్లి రోడ్ లో నిలిచినటువంటి మురుగు కాలువను జెసిబి సహకారంతో దారి మళ్లించడం జరిగిందన్నారు. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే భువనగిరి పురపాల సంఘ నిధులను ఇక్కడ వెచ్చించి తక్కువ జనసాంద్రత ఉన్నప్పుడు వెళ్లినటువంటి మురుగు నీటిని ఇప్పుడు ఎక్కువ జనసాంద్రత పెరుగుతున్న దృష్ట్యా అధికారులు అట్టి విషయాన్ని ఆలోచించి ఈ యొక్క పనుల కు అధిక నిధులను కేటాయించి ప్రజలకు అన్ని వర్గాల వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పంట నష్టాలు జరగకుండా ఆ యొక్క మురుగునీరును దారి మళ్ళించే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కౌన్సిలర్స్ ఈరపాక నర్సింహా, కైరంకొండ వెంకటేష్, కృష్ణయాదవ్ గ్రామ ప్రజలు రాజు దొర,ప్రభాకర్చారీ, జిట్టా మల్లారెడ్డి,బాలేశ్వర్,బాలంపెల్లి గ్రామ్మశాఖ అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎస్సై సురేష్ కుమార్



అశ్వాపురం, సెప్టెంబరు 22 :(వాయిస్ టుడే)ద: భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి గణపయ్య స్వామికి శుక్రవారం అశ్వాపురం ఎస్ ఐ సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ ను ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు తిరుపతిరావు, చారి, సాగర్, సైదిరెడ్డి, క్రాంతి రెడ్డి, గరాటి రాంబాబు, మడిపల్లి పవన్, పున్నారెడ్డి, హరీష్ ,ఆనంద్ రావు ,సురేష్, సూరి పాల్గొన్నారు.

## అల్లాదుర్గం సాక్షి విలేఖరి పై దాడిని తీవ్రంగా ఖండించిన రాయపోల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు




దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 22,: సిద్దిపేట జిల్లా రాయపోల్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం సాక్షి జర్నలిస్టు వీరేంద్ర పై దాడి చేసిన అల్లాదుర్గం ఎంపిపి అనిల్ రెడ్డి వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జర్నలిస్టులను దూషించిన దాడులు చేసిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 వేల జరిమానా లేదా 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు జర్నలిస్టులు సమాజ చైతన్యం కోసం ఎలాంటి వేతనాలు లేకుండా నిస్వార్థంగా సామాజిక బాధ్యతలు కలిగిన వ్యక్తులని అలాంటి వారిపై ఇలాంటి దుర్గాటనలు జరగడం బాధాకరం అన్నారు జర్నలిస్టు అంటేనే నిత్యం ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగిన ప్రపంచానికి తెలియజేయడం కోసం వార్తలు సేకరించి నిజాలను ప్రపంచానికి తెలియజేస్తారని అలాంటి వాస్తవాలను వార్తలుగా రాస్తే జీర్ణించుకో లేక దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు కమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నర్సింలు, సలహాదారుడు యాదగిరి, సభ్యులు గణేష్, కనక స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను కలిసిన, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి) :- అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ని,ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ఉన్నారు. అనంతరం సీఎల్పీ నేత బట్టి విక్రమార్క,కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ)మెంబర్ ఉత్తమ్ కుమార్ రెడ్డినీ బీర్ల ఐలయ్య కలిశారు.

## గన్నేరువరం పోలీస్ స్టేషన్ తనిఖీ



కరీంనగర్ సెప్టెంబర్ 22(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు తనిఖీ చేసారు. తొలుత గన్నేరువరం ఎస్ హెచ్ ఓ నర్సింహరావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది తో మాట్లాడి రికార్డుల నిర్వహణ, అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్ పనితీర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోవు ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులు చాలా అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వహించాలని సూచించారు. ముందున్న గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక యువకులతో ముచ్చటించారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లు అలవరచుకుని, సమయాన్ని వృధా చేయకుండా ఉన్నత శిఖరాలకు ఎదిగి ఇతరులకు ఆదర్శనంగా నిలవాలన్నారు. క్రీడలు శారీరకంగానే కాకుండా మానసికోల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ సందర్బంగా స్థానిక యువతకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా క్రికెట్ కిట్ లను , ఇతర క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ టి.కరుణాకర్ రావు, తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనా రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు నర్సింహారావు(గన్నేరువరం), ప్రమోద్ రెడ్డి (ఎల్ ఎండీ), రాజేష్ (చిగురుమామిడి), ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి

## -మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే)జిల్లాలో నిర్వహించుకోనున్న గణేష్ నిమజ్జనం, మిలాదున్ నబి పండుగలను సర్వ మతాల సమ్మిళితంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గణేష్ నిమజ్జనం, మిలాదున్ నబి పండుగల ఏర్పాట్లపై పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ,..అందరి సహకారంతో ఈనెల 27న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనాన్ని, 29న జరుపనున్న మిలాదున్ నబి పండుగలను విజయవంతం చేయడంలో సమిష్టిగా కృషి చేయాలని మంత్రి కోరారు. జిల్లాలో అంగరంగ వైభవంగా అద్యాత్మికతకు అద్దంపట్టేలా నిర్వహిస్తున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో ముస్లిం సోదరులు పాల్గొని షర్బత్, స్వీట్లను పంచారని, మిలాదున్ నబీలో హిందువులు షర్బత్ లను పంచారని, ఇప్పటికి గ్రామాలలో జరిగే మొహరం పండుగను ముస్లింలతో సమానంగా హిందువులు కుడా నిర్వహించుకుంటారని, చుట్టరికాలను కూడా కలుపుకొని జీవిస్తారని, సర్వమతాలను గౌరవించుకున్నపుడే సమున్నత అభివృద్ధి సాధ్యం అన్నారు. హైదరాబాద్ లో మిలాదున్ నబీ పండుగను పోస్టుపోన్ చేసుకున్నారని, అందుకు వారందరికీ ప్రభుత్వం పక్షాన కృతజ్ఞతాభినందనలను తెలిపారు. బైబిల్, ఖురాన్, భగవద్గీత లాంటి పవిత్ర గ్రంథాలలో ఎక్కడ మతాలను కించపరుస్తున్నట్లు చెప్పలేదని, తన మతాన్ని తాను గౌరవించుకుంటూ ఎదుటి వారి మతాన్ని గౌరవించినప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుందని, ఎక్కడైతే శాంతి భద్రతలు బాగుంటాయో అక్కడ అభివృద్ధి ఆచరణ సాధ్యమవుతుందని తెలిపారు. గతంలో జిల్లాలో డెంగ్యూ జ్వరాలతో అతలాకుతలమై, త్రాగునీటి కోసం కొట్లాడే స్థితులుండే కరీంనగర్ జిల్లా హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందిన నగరంగా ప్రగతి స్థానంలో నిలిచిందన్నారు.వినాయక నిమజ్జనం అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని, మెడికల్ క్యాంపుల ఏర్పాటు, సానిటేషన్ పనుల నిర్వహణ తదితర పనులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకులు ఇబ్బందులు పడకుండా విద్యూత్ చార్జీలను చెల్లిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ..జిల్లాలో వినాయ నిమజ్జనానికి ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, నిమజ్జనానికి వచ్చే విగ్రహాల ప్రకారం పర్యవేక్షించడానికి నోడల్ అధికారులను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. 29న నిర్వహించే మిలాదున్ నబీ పండుగకు ప్రభుత్వ పరంగా సహకారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ సుబ్బారాయుడు, జిల్లా పరిషత్ చైర్మెన్ కనుమల్ల విజయ, మేయర్ సునీల్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్న అనీల్, ఎంపీపీలు శ్రీలత, లక్ష్మయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వినాయక మంటపాలకు నిర్వాహకులకు బాసటగా మంత్రి గంగుల

### సొంత నిధులతో ఉచిత విద్యుత్

కరీంనగర్ సెప్టెంబర్ 22(వాయిస్ టుడే)కరీంనగర్ నియోజకవర్గంలోని వినాయక మండపాలకు అవసరమైన కరెంట్ కోసం మంత్రి గంగుల కమలాకర్ తన సొంత నిధులు 4 లక్షల చెక్కును ఎలక్ట్రిసిటీ అధికారులకు అందజేసారు. శుక్రవారం మంత్రి కలెక్టర్ కార్యాలయంలో వినాయక మండపాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే విషయంలోఎలక్ట్రిసిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతియేటా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు విద్యుత్ బిల్లులు తానే చెల్లిస్తున్నానని మంత్రి గంగుల కమలాకర్ గుర్తు చేశారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు సురక్షితమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మండపాల వద్ద సురక్షితమై విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించామని తెలిపారు. వినాయక మండప నిర్వాహకులను కరెంటు బిల్ పేరుతో ఇబ్బందులకు గురి చేయద్దని, వినాయక మంటప నిర్వాహకులు విద్యుత్ అధికారులకు సహకరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి.గోపి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, జెడ్పీ చైర్మెన్ కనమల్ల విజయ, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఎస్ఈ గంగాధర్, డీఈ రాజం, టౌన్ ఏడీఈలు నరేందర్, సుధీర్, రూరల్ ఏడీఈ రాజు తదితరులు పాల్గొన్నారు.



## దౌల్తాబాద్ మండలంలో బిఆర్ఎస్‌కి మరో షాక్

### పోసానపల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీకి 50 మంది యువకులు రాజీనామా

దుబ్బాక, (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 22: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం పోసానిపల్లి నూతన గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఈరోజు పోసానిపల్లి గ్రామంలో మన దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. బిజెపి చేరిన వారిలో అబ్రమైన శ్రీశైలం ప్రశాంత్ సుధాకర్ జయరాములు నవీన్ కృష్ణా రాము సత్యం ఎల్లం పోచయ్య నర్సింలు లక్ష్మీపతి విజయ్ కాంత్ కర్ణాకర్ మహేష్ తరుణ్ విగ్నేష్ భాస్కర్ శ్రీకాంత్ రాజు నరేష్ నలుగురు తులసీదాస్ రాజ్ తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి కావున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గణేశునికి ఇరవై ఒకటి రకాల నైవేద్యాలు



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్22(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని గణేష్ ని నవరాత్రులు పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూసాల హనుమాన్ నగర్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన పూజా కార్యక్రమం ఏర్పాటు చేసి%ఎ%ఇరవై ఒకటీ రకాల పిండి వంటలు వినాయకునికి నైవేద్యంగా సమర్పించడం జరిగింది, స్థానిక మహిళలు భక్తిశ్రద్ధలతో తయారుచేసిన ఇరవై ఒకటి రకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి ఎంతో ఉత్సాహంగా నైవేద్యం సమర్పించి అందరికీ ప్రసాదం పంచడం జరిగింది, అనంతరం ఆలయ కమిటీ సభ్యుడు సుమన్ మాట్లాడుతూ, భక్తి దురుద్దేశాలను చెడు వ్యసనాలకు దూరం చేయడమే కాక సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తే ,సన్మార్గంలో నడిచే దారులు చూపిస్తాయని దానికి గణేషుడే నిదర్శనం అని కొనియాడారు,ఇట్టి కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు హనుమాన్ నగర్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మొండికుంట నందు 54 కేజీల లడ్డుని ఆవిష్కరించిన అశ్వాపురం ఎస్ఐ సురేష్ కుమార్

అశ్వాపురం సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం నందు నూతనంగా నిర్వహించబడుతున్న రామాలయం ఆవరణలో గల శ్రీ వరిసిద్ధ వినాయకుడు మండపం నందు 54 కేజీల లడ్డుని ఆవిష్కరించిన అశ్వాపురం ఎస్సై సురేష్ కుమార్, మరియు మొండికుంట సర్పంచ్ మరి మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గుర్తు తెలియని వాహనం డికొని వ్యక్తి దుర్మరణం

చేవెళ్ల...సెప్టెంబర్ 22(వాయిస్ టుడే): శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాస్ (32) గురువారం అర్ధరాత్రి సమయంలో శంకర్ పల్లి లో గల తన భార్య తేజశ్వరి, కొడుకును చూడాలని తన ఆక్టివా బండిమీద ఇంటి నుంచి బయలుదేరి వెలుతుండగా, మార్గమధ్యలో ఎర్వ గూడ గ్రామానికి దగ్గరలో గల జయదేవ్ గార్డెన్ కి ముందు గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం అవ్వడంతో అక్కడికక్కడే మరణించాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు

మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): వినాయక నవరాత్రిమహోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలో శుక్రవారం వినాయక నిర్వాహక మండలలీల ఆధ్వర్యంలో మహిళా భక్తులకు శ్రీ లక్ష్మీ కుంకుమార్చన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండపాలలో అన్నదాన కార్యక్రమాలు కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ, ఉచిత పంపిణీ

కరీంనగర్ సెప్టెంబర్ 22(వాయిస్ టుడే)జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ ఐదో సెమిస్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి కళాశాల ఆంగ్ల ఉపన్యాసకుడు ధనపురి సాగర్ తయారు చేసిన నోట్స్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..విద్యార్థులకు ఈ నోట్స్ సులభంగా అర్థం చేసుకొని పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందుటకు ఉపయోగ పడుతుందని సూచించారు. ఆంగ్ల అధ్యాపకుడు సాగర్ మాట్లాడుతూ..శాతవాహన విశ్వ విద్యాలయ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ నోట్స్ ను ఉచితంగా పొందుటకు గాను 8885549467 నెంబర్ కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి నోట్స్ ను ఉచితంగా పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్లధ్యాపకుడిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాస్, ఏసీఓ బి.సంపత్ కుమార్, ఏవో బి.శ్రవణ్ కుమార్, బి.రామేశ్వర్ రావు, డాక్టర్ ఎండీ అలీ ఖాన్, డాక్టర్ ఆర్.గోపికృష్ణ, సిహెచ్ మోహన్ ప్రసాద్, సౌజన్య, అధ్యాపక బృందం అభినందించారు.

## అభివృద్ధి అనేది ఎమ్మెల్యే రఘునందన్‌రావుతోనే సాధ్యం,

### బిటి రోడ్డు మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన బొప్పాపూర్ గ్రామస్తులు



దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 22,: సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం బొప్పాపురం గ్రామంలో ఎల్లమ్మ దేవాలయం నుండి సత్యసాయి వాటర్ ట్యాంక్ వరకు అదేవిధంగా పెద్దమ్మ దేవాలయం నుండి ఆకారం బ్రిడ్జి వరకు 1 కోటి 20 లక్షలు మంజూరు కావడం పట్ల బిజెపి నాయకులు గ్రామస్తులు కలిసి ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఉప ఎన్నికల్లో గెలిచినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు అన్నారు గత పది సంవత్సరాల నుండి గ్రామంలో రైతులకు పొలాల వద్దకు వెళ్లడానికి మందు సంచులు తీసుకెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే రఘునందన్ రావును తీసుకెళ్లగా గ్రామంలో మట్టి రోడ్డును వేయించి వాటిని బీటీ రోడ్డుగా మార్చడానికి నిధులు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే రఘునందన్ రావు దాని అన్నారు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సుల్తానాబాద్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనే వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ , శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రజావాణి దరఖాస్తులు, ధరణి, గృహలక్ష్మి, ఓటరు జాబితా సవరణ దరఖాస్తులు, మీ సేవా తదితర అంశాలపై తహసిల్దార్లతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సెప్టెంబర్ 25 లోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, టాయిలెట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లు తప్పనిసరిగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58 సంబంధించి అర్హులందరికీ పట్టాల పంపిణీ పూర్తి కావాలని కలెక్టర్ అన్నారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించి జిల్లాకు కేటాయించిన ఇండ్లకు లబ్దిదారులను స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో త్వరితగతిన ఎంపిక చేసి, రెండు వారాల్లో ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కల్లేపల్లి శంకర్

పెద్దపెల్లి జిల్లాసుల్తానాబాద్ సెప్టెంబర్22(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండలంలో ని నారాయణపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి శంకర్ శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ కండువా వేసి కల్లేపల్లి శంకర్ ను పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కల్లేపల్లి శంకర్ కు సూచించారు ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీలో చేరిన కల్లేపల్లి శంకర్ మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై

బి ఆర్ఎస్ పార్టీలో చేరినట్టు స్పష్టం చేశారు రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విజయానికి తన వంతు కృషి చేస్తానని కల్లేపల్లి శంకర్ స్పష్టం చేశారు రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం లో దాసరి మనోహర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని శంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు కాసర్ల అనంతరెడ్డి ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు మాజీ ఎంపీపీ పాల రామారావు బి ఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు గు దుగుల సతీష్ బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు



ఎర్రవెల్లి వేణుగోపాలరావు ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల రాజయ్య మూల హరీష్ గ్రామ శాఖ యాదవ సంఘం అధ్యక్షులు ఆర్ మల్లయ్య వేల్పుల తిరుపతి కొమ్మ సదానందం వార్డు సభ్యులు గుడుగుల సదానందం నరసయ్య కనకయ్య అరవింద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..